Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక


ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 273 పేజీలు 8 వెల : 5 మార్చి 08 శనివారం 2025




# పంచాయతీరాజ్ సర్వీస్ నిబంధనల్లో సవరణలు



**ప్రజలకు మెరుగైన సేవలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్ర పంచాయతీరాజ్ సర్వీస్ నిబంధనల సవరణతోపాటు వివిధ కార్యక్రమాల నిర్వహణకు పలు ప్రభుత్వ సంస్థలకు భూములు కేటాయించింది.ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారా రూ.9 వేల కోట్ల సేకరణ**

**పలు ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం**

ఈనాడు, అమరావతి: ప్రజలకు మెరుగైన సేవలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్ర పంచాయతీరాజ్ సర్వీస్ నిబంధనల సవరణతోపాటు వివిధ కార్యక్రమాల నిర్వహణకు పలు ప్రభుత్వ సంస్థలకు భూములు కేటాయించింది. ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారా బాండ్లతో రూ.9 వేల కోట్లు సమీకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు పలు ప్రతిపాదనలను సీఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో నిర్వహించిన మంత్రి వర్గ సమావేశం ఆమోదించింది. వాటి వివరాలివి..జిల్లా పంచాయతీ అధికారి, దానికి సమానమైన అన్ని హోదాలను అనుసంధానించాలని నిర్ణయం. ప్రస్తుత జిల్లా పంచాయతీ అధికారి, విస్తరణ శిక్షణ కేంద్రాల ప్రిన్సిపాళ్ల స్థాయి పెంపు. వివిధ హోదాల్లో సీనియార్టీలను సరళీకరించి.. డూప్లికేషన్ ఆఫ్ క్యాడర్‌ను తొలగించాలని నిర్ణయం. ఇందుకు సంబంధించి పంచాయతీరాజ్ సర్వీస్ నిబంధనల్లో సవరణలకు ఆమోదం.

విశాఖలోని సెంచూరియాన్ స్కూల్ ఆఫ్ రూరల్ ఎంటర్‌ప్రైజ్ మేనేజ్‌మెంట్ ట్రస్ట్ భువనేశ్వర్ పేరును సెంచూరియాన్ ఎడ్యుకేషన్ మెనేజ్‌మెంట్ ట్రస్ట్ విశాఖపట్నంగా మార్పు.

సెంట్రల్ పూల్‌కు కొత్తగా 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్/పీజీ పోస్టుల కేటాయింపు.ఇన్ సర్వీసులో ఉన్న పీజీ డాక్టర్ల వేతనాలు వీరికి చెల్లింపు.

పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం పనుకువలసలోని 27.26 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు ఏపీఐఐసీకి ఉచితంగా బదలాయింపు.

విజయనగరం మండలం గాజులరేగలో జిల్లా తెదేపా కార్యాలయం నిర్మాణానికి ఎకరానికి ఏడాదికి రూ.1,000 అద్దె ప్రాతిపదికన 33 ఏళ్ల కాలపరిమితికి రెండు ఎకరాల కేటాయింపు.

ఏలూరు జిల్లా మేడేపల్లి, వేలయిర్‌పాడులో సర్వే నంబరు 74 (పాత సర్వే నంబరు 27)లోని 5.75 ఎకరాల ప్రభుత్వ భూమిని అటవీశాఖకు ఉచితంగా కేటాయింపు.

కొత్త పర్యాటక విధానం 2024-29లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పర్యాటక కేంద్రాల ఏర్పాటు.

రాజమహేంద్రవరం :అర్బన్ మండలంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు ధవళేశ్వరం వద్ద 10.72 ఎకరాల భూమిని ఉచితంగా వ్యవసాయ, సహకారశాఖలకు బదలాయింపు.

కాకినాడ గ్రామీణ మండలం తమ్మవరంలో 66.12 ఎకరాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థకు అనుమతి.



# జనసేనలో వైసిపి మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు

**పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక**

**అమరావతి:** వైసీపీలో ఉన్న కొందరు ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు, ప్రజాప్రతినిధులు ఇలా.. చాలా మంది ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి.. కూటమి పార్టీలో చేరుతున్నారు.. ఇప్పటికే టీడీపీ, జనసేన, బీజేపీలో పలువురు నేతలు చేరిపోయారు.. ఇక, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా జనసేనలో చేరిపోయారు.. గతంలోనే వైసీపీకి రాజీనామా చేసిన ఆయన.. ఈ నెల 3వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు.. ఈ సందర్భంగా పెండెం దొరబాబు చేరికకు పవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. శుక్రవారం అధికారికంగా జనసేన తీర్థం పుచ్చుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు..
పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు.. ఆయనతో పాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.. మరికొందరు నేతలు.. కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు మంత్రి నాదెండ్ల మనోహర్.. కాగా, గత ఏడాది ఆగస్టులో వైసీపీకి రాజీనామా చేశారు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు.. రెండు మూడు నెలలుగా పరిస్థితులు మారాయని.. అందుకే వైసీపీకి రాజీనామా చేశానని ఆయన స్పష్టం చేశారు.. నియోజకవర్గ అభివృద్ధి కోసం పిఠాపురంలోనే ఉంటానని పేర్కొన్నారు. ఇక, తనకు వెన్నుపోటు రాజకీయాలు తెలియదని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు, అభివృద్ధి కోసం పిఠాపురంలోనే ఉంటానని పేర్కొన్నారు.. అనుచరులు, కార్యకర్తలతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పుకొచ్చారు.. ఆ తర్వాత పవన్ కల్యాణ్‌కు కలిసి జనసేనలో చేరికకు లైన్ క్లియర్ చేసుకున్న ఆయన.. తన అనుచరులతో కలిసి ఈ రోజు జనసేన గూటికి చేరారు.. ఇక, 2019 ఎన్నికల్లో పిఠాపురం నుంచి బరిలోకి దిగి విజయం సాధించారు దొరబాబు.. అయితే 2024లో జరిగిన ఎన్నికల్లో పిఠాపురం నుంచి జనసేనాని పవన్ కల్యాణ్ బరిలోకి దిగడంతో.. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న దొరబాబుకు వైఎస్ జగన్ టికెట్ నిరాకరించారు. పవన్‌పై పోటీగా వంగా గీతను బరిలోకి దింపారు.. కానీ, ఈ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ గ్రాండ్ విక్టరీ కొట్టిన విషయం విదితమే. తాజా పరిణామాలతో పిఠాపురంలో ఎలాంటి రాజకీయ వాతావరణం ఉంటుందో వేచిచూడాలి.



2వ

## పునర్విభజన పోరాటం కోసం జెఎసి

**తమిళనాడు సిఎం స్టాలిన్ చొరవ**

**వివిధ రాష్ట్రాల సిఎంలకు లేఖలు రాసిన స్టాలిన్**




2వ

## నాసా వ్యోమగాములను భూమ్మీదకు తీసుకు వస్తాం

**మస్క్‌కు బాధ్యత అప్పగించానన్న ట్రంప్**

# వైఎస్ వివేకా వాచ్‌మెన్ హత్యపై కేబినేట్‌లో సుదీర్ఘ చర్చ



**జగన్ కుట్రలపై అప్రమత్తంగా ఉండాలన్న సిఎం చంద్రబాబు**

**సాక్షులు వరుసగా చనిపోవడం వెనక కుట్ర ఉందన్న అనుమానం**

అమరావతి: వాచ్‌మెన్ రంగన్న మృతి ముమ్మాటికీ అనుమానాస్పదమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వివేకా హత్య కేసులో సాక్షులు వరుసగా మృతి చెందడంపై ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. మిగిలిన వారికి రక్షణ కల్పించాలని సిఎం డిజిపిని ఆదేశించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రత్యక్ష సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతిపై సుదీర్ఘ చర్చ జరిగింది. వివేకా హత్యకేసు సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోతున్న అంశంపై దాదాపు గంటపాటు చర్చ జరిగింది. రంగన్నను పోలీసులే చంపారంటూ తొలుత వార్తలు రావడంపై మంత్రివర్గంలో అనుమానాలు వ్యక్తమయ్యాయి. 'ఏ దురుద్దేశం లేకపోతే రంగన్న మృతిని పోలీసులకు ఎందుకు ఆపాదిస్తారు. రంగన్న మృతిని ప్రభుత్వానికి ఆపాదించాలనే కుట్ర ఉందని కొందరు మంత్రులు వ్యాఖ్యానించినట్టు సమాచారం. వివేకా కేసులో మరో సాక్షి దస్తగిరికి వచ్చిన బెదిరింపులపైనా చర్చ జరిగింది. వాచ్‌మెన్ మృతి వెనుక ఉన్న అనుమానాలను డీజీపీ.. మంత్రులకు వివరించారు. అనుమానాస్పద మృతేనని పోలీసుల విచారణలోనూ నిర్ధరణ అయిందన్నారు. ఈ సందర్భంగా సీఎం స్పందిస్తూ.. జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని పదేపదే చెబుతూ వస్తున్నానని గుర్తు చేశారు. పరిటాల రవి హత్యకేసులోనూ సాక్షులు ఇలానే చనిపోతూ వచ్చారని పేర్కొన్నారు. అనుమానాలతో కేసును ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై చర్చించారు. కేసు సీబీఐ పరిధిలో ఉన్నా.. సాక్షులను రక్షించాల్సిన బాధ్యతపై మనపై ఉందని సీఎం అన్నారు. సాక్షుల అనుమానాస్పద మృతి దురదృష్టకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. వివేకా హత్య జరిగిన రోజు జగన్, భారతిలను హైదరాబాద్ నుంచి
పులివెందులకు తీసుకొచ్చిన డ్రైవర్ కూడా చనిపోయిన అంశం ప్రస్తావనకు వచ్చింది. సుదూర ప్రయాణంలో జగన్, భారతీ వివేకా హత్యపై మాటల సంభాషణను డ్రైవర్ విన్నందునే తర్వాత అనుమానాస్పద మృతి చెందారని చర్చ జరిగింది. ఇలా ఇప్పటి వరకు ఆరుగురు చనిపోయారని ప్రస్తావనకు వచ్చింది.2019, మార్చి 15వ తేదీ తెల్లవారుజామున మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి.. తన నివాసంలో దారుణ హత్యకు గురయ్యారు. మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనుండడంతో.. ఈ హత్య కేసు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఈ హత్య జరిగన సమయంలో వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. దీంతో ఈ హత్యను నాటి చంద్రబాబు ప్రభుత్వమే చేయించిందని మీడియాలో ప్రకటించారు. అంతేకాదు.. ఈ హత్య కేసును సీబీఐకి అప్పగించాలంటూ నాటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా అయితేనే.. ఈ హత్య వెనుక ఉన్న పాత్రదారులు, సూత్రదారులు బయటకు వస్తారన్నారు. అందుకోసం వైఎస్ జగన్ న్యాయస్థానాన్ని సైతం ఆయన ఆశ్రయించారు. ఇంతలో ఎన్నికలు వచ్చాయి.ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. దాంతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ వెంటనే వైఎస్ వివేకా హత్య కేసును సీబీఐకి అప్పగించాలన్న తన పిటిషన్‌ను కోర్టు నుంచి వెనక్కి తీసుకున్నారు. అలాగే తన తండ్రి హత్య కేసులో దోషులను చట్టానికి పట్టించాలంటూ సోదరుడు సీఎం వైఎస్ జగన్‌ను వైఎస్ వివేకా కుమార్తె కోరింది. ఆ సమయంలో సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన సమాధానంతో ఆమె ఒకింత షాక్‌కు గురైంది.

# మహిళల సాధికారితకు పెద్దపీట

**హైదరాబాద్:** రాషట్ర మహిళలకు మంత్రి సీతక్క అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ రోజు మహిళలందరికీ శుభ దినం అని,మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది ఇందిరమ్మ రాజ్యం అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయం అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని
ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం ఫ్రీ ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చాం అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అభిప్రాయపడ్డారు. పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని సీతక్క చెప్పారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్టీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించామన్నారు. మహిళా సంఘాలకు వ్యాపారం



ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు. 21 వేల కోట్లకు పైగా రుణాలిచ్చాం.. వడ్డీలు, చక్ర వడ్డీలు అప్పుల బాధకు కుటుంబాలు బలి కాకుండా వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వంలో మహిళలందరూ సంతోషంగా ఉన్నారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘం అంటే ఆర్థిక భద్రత, సామాజిక రక్షణ.. మహిళా సంఘంలో చేరడం వలన ఒక సామాజిక భద్రత ఉంటుందని మంత్రి సీతక్క తెలిపారు. అందుకే 60 ఏళ్లు దాటిన మహిళలకు మహిళా సంఘంలో చేర్చుకుంటున్నామన్నారు. మహిళలు చదువు మానేసి అనేక రకాల మానసిక వేదన గురైన సందర్భాలు ఉన్నాయి.. కాబట్టి 15 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు కూడా మహిళా సంఘంలో సభ్యులుగా చేర్చుకునే అవకాశం కల్పించామని చెప్పారు. మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా
అందిస్తున్నామన్నారు. మహిళలు వంటగదికే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని సీతక్క తెలిపారు. అదానీ,
అంబానీలకే పరిమితం అయిన సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్లను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరి సోదరుడుగా అండగా ఉంటూ ప్రజా పాలన
అందిస్తున్నారని వెల్లడించారు. మహిళలు ఏ బిజినెస్ పెట్టుకోవాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఒక సోదరుడుగా అండదండగా నిలబడి పనిచేస్తున్నారు.. మహిళలంతా ఈ ప్రభుత్వాన్ని దీవించండని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## పునర్విభజన పోరాటం కోసం జెఏసి

న్యూఢిల్లీ,: వచ్చే ఏడాది లోక్‌సభ పునర్విభజన జరగనున్న వేళ తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులోభాగంగా నియోజకవర్గాల పునర్విభజనపై జేఏసీ ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలకు సీఎం స్టాలిన్ శుక్రవారం లేఖ రాశారు. ఈ జేఏసీలో తమ పార్టీ అభ్యర్థులను సూచించాలని ఆ లేఖలో సీఎంలు, మాజీ సీఎంలకు ఆయన సూచించారు. అలాగే మార్చి 22 వ తేదీ చెన్నయిలో ఈ జేఏసీ తొలి సమావేశం జరగనుందని ఆ లేఖలో సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. అదే విధంగా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆ లేఖలో వారికి సీఎం స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. ఏపీ, తెలంగాణ, కేరళ, కర్నాటక, పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులకు ఆయన ఈ లేఖలు రాశారు. ÷రిలిక్‌సభ స్థానాల పునర్విభజనతో దక్షిణాదిలో ఆ స్థానాల సంఖ్య తగ్గనున్నాయని.. అలాగే ఉత్తరాధిలో వాటి సంఖ్య గణనీయంగా పెరగనున్నాయంటూ ఓ ప్రచారం అయితే వాడి వేడిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు తమిళనాడులో ప్రస్తుతం 39 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని.. పునర్విభజన అనంతరం వాటి సంఖ్య 31కి చేరుతోందంటూ సీఎం స్టాలిన్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో తమిళనాడు 8 లోక్ స్థానాలను0 కొల్పోనుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందులోభాగంగా మార్చి తొలి వారంలో ఈ అంశంపై చర్చించేందుకు చెన్నయిలో అఖిల పక్ష సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు హాజరయ్యాయి. కానీ బీజేపీ మాత్రం ఈ సమావేశానికి డుమ్మా కొట్టిన విషయం విదితమే. మరోవైపు సీఎం స్టాలిన్ చేసిన ఈ కీలక వ్యాఖ్యల నేపథ్యంలో ఆ మరునాడే కోయంబత్తురు పర్యటనకు వచ్చిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. పునర్విభజన అనంతరం దేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గించే ప్రయత్నం అయితే ఏమీ జరగదని ఆయన
కుండబద్దలు కొట్టారు. అంతేకాదు.. ప్రధాని మోదీ సైతం ఇదే అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదీకాక మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలంటూ విభజించే ప్రయత్నం చేస్తుందంటూ గత కొద్ది రోజులుగా ఓ వాదన సాగుతోంది. అంతేకాకుండా.. ఉత్తరాదిలో లోక్ సభ స్థానాలను పెంచడం ద్వారా.. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం చేస్తుందనే విమర్శలు సైతం వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఏంకే స్టాలిన్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారనే ఓ చర్చ అయితే సాగుతోంది.

## నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

హైదరాబాద్ :త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుం దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు
చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెఇప కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలిపెట్టవద్దు.. కుటుంబ రాజకీయాలు వద్దు.. ఇది మంచి సంప్రదాయం కాదని కిషన్ రెడ్డి సూచించారు. మహిళను శక్తిగా కొలిచే సంప్రదాయం ఒక్క భారత్‌లోనే ఉందని అన్నారు. ఇంటిని నడిపే మాతృమూర్తి మహిళ అని పొగిడారు. పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన అద్భుతంగా మహిళా మోర్చా నేతలు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మహిళలు బాగా పని చేశారు.. దేశ సరిహద్దుల్లో రక్షణ విభాగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు.. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు. మరోవైపు.. 2014-2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గ్జజె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు.. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్.. అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

హైదరాబాద్: పార్లమెంట్ మలివిడత సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెండింగ్ సమస్యలపై గళమెత్తేందుకు ఎంపిలు ఏకతాటిపై నడవాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఈక్రమంలో ప్రజాభవన్‌లో శనివారం అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పార్టీలకు ఆహ్వానం పంపించింది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం జరుగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. అలాగే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు.
అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఈసమావేశాన్ని నిర్వహించి రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ.. స్వయంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీలకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమావేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరుగనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. బీజేపీకి సంబంధించిన ఎంపీలను కూడా సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. అందులో ప్రధానంగా కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు కూడా ఆహ్వానాన్ని పంపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి వారిని సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. పార్లమెంటులో తెలంగాణ నుంచి బిజెపికి 8, కాంగ్రెస్‌కు 8మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అలాగే ఎఐఎం నుంచి అసదుద్దీన్ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిఆర్ఎస్‌కు కేవలం రాజ్యసభలో మాత్రమే సభ్యులు ఉన్నారు.

## డీపీవోల కేడర్ క్రమబద్ధీకరణ ప్రతిపాదనకు ఆమోదం

అమరావతి: డీపీవోల కేడర్ క్రమబద్ధీకరణ ప్రతిపాదనకు ఎపి కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతిపాదనలకు సైతం ఆమోదం తెలిపింది. డీపీవోలు నేరుగా రిపోర్టు చేసేలా కేడర్‌లో మార్పులపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పౌరసేవలు నేరుగా ప్రజలకు అందేలా చూసేలా కేడర్‌లో మార్పులకు ఆమోదం ఇచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం, అజెండాలోని 14 అంశాలకు ఆమోదముద్ర వేసింది. ముఖ్యంగా పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో డీపీవోలకు నేరుగా రిపోర్టు చేసేలా కేడర్‌లో మార్పు చేర్పుల నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.. కేడర్ రేషనలైజేషన్ పై ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ.. పౌరసేవలు నేరుగా ప్రజలకు అందేలా చూసేలా కేడర్ లో మార్పు చేర్పులకు నిర్ణయం తీసుకున్నారు.. ఇక, ఏపీ ప్రైవేటు యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లు 2025పై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది..మరోవైపు, కుప్పం నియోజకవర్గంలో రూ.5 కోట్లతో డిజిటల్ హెల్త్ నెర్వ్ సెంటర్ ఏర్పాటుపై వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.. సెంట్రల్ పూల్ లో 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల కోసం కేబినెట్ కు వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలు సమర్పించగా.. వాటికి ఆమోదముద్ర వేసింది.. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో ఎంఎస్ఎంఈ పార్క్ నిర్మాణం కోసం ఉచితంగా 27 ఎకరాల భూమి కేటాయించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. మరోవైపు, రాజమహేంద్రవరంలో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి ఉచితంగా 10 ఎకరాల భూమి కేటాయింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. గీతకులాలకు కేటాయించిన 335 మద్యం దుకాణాల్లో నాలుగు దుకాణాల్ని సొండి కులాల వారికి కేటాయిస్తూ చేసిన సవరణను ఆమోదించింది కేబినెట్ . 2024-29 ఏపీ టూరిజం ల్యాండ్ అలాట్మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది. 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రాజమహేంద్రవరంలో వ్యవసాయ కళాశాల ఉచిత భూ కేటాయింపు ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చింది. రాజమహేంద్రవరం పాత రైల్వే హ్యావలాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాల కేటాయింపునకు ఆమోదం ఇచ్చారు. మద్యం దుకాణాల్లో సొండి కులాలకు 4 షాపులు కేటాయింపునకు ఆమోదం దక్కింది. 2024-29 టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చారు.

## దమ్ముంటే సభకు వచ్చి నిజాలు మాట్లాడాలి

అమరావతి::జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై జనసేన నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, జనసేన నేత బోలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ... సత్తెనపల్లి ఇంచార్జి కూడా కానీ అంబటి రాంబాబు పవన్‌పై మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. వైసీపీ పాకిస్థాన్ లాంటిదని.. కూటమి ఇండియా లాంటిదంటూ వ్యాఖ్యలు చేశారు. మీరు సభకు రావాలి సమస్యలపై మాట్లాడాలి. బయట ప్రెస్‌మీట్ పెట్టి ఇష్టానుసారం మాట్లాడడం సరికాదు. వైసీపీ లీడర్లు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని ఎమ్మెల్యేలు హెచ్చరించారు. 2019 నుంచి 2024 వరకు 5 సంవత్సరాలు రాష్ట్రం చీకటిలో ఉందన్నారు. జగన్ పుట్టగానే ఎంపీ గానో ఎమ్మెల్యే గానో పుట్టలేదని.. తండ్రి పదవి అడ్డంపెట్టుకుని అక్రమ ఆస్తుల సంపాదించింది జగన్ అంటూ విరుచుకుపడ్డారు. బియ్యం దొంగలంతా వైసీపీలోనే ఉన్నారన్నారు. చంద్రశేఖర్ రెడ్డి, శ్రీ రంగనాథ్ రాజు, పేర్ని నాని బియ్యం దొంగలు కాదా అని ప్రశ్నించారు. నాదెండ్ల మనోహర్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత అక్రమ బియ్యం రవాణాని అరికట్టారన్నారు. 'నువ్వు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసావ్.. డయా ఫాంవాల్ అంటే ఏంటో తెలియదు నీకు' అంటూ అంబటినిప్రశ్నించారు. కోట్లాది మంది రైతుల కుటుంబాలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అండగా నిలిచారన్నారు. జగన్ సొంత నియోజకవర్గంలో కూడా రైతులకు బాసటగా పవన్ కళ్యాణ్ నిలిచారని తెలిపారు. వైసీపీలాగా ప్రతిసారి ఎన్నికలకు ఒక స్టంట్ చేసే అలవాటు తమకు లేదన్నారు. కోడి కత్తి, గులాకారాయి, బాబాయి హత్యని అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చింది జగన్ అంటూ దుయ్యబట్టారు. ఋషికొండలో ప్యాలెస్ ఎందుకు కట్టారని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు జగన్ ఆస్తులెంత.. లేనప్పుడు ఆస్తులెంత అని నిలదీశారు. గత 5 సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కూడా ఏ రోజు చెప్పలేదని మండిపడ్డారు. అధికారం ఇచ్చిన వారికి సేవ చేయడం మన బాధ్యత అని చెప్పుకొచ్చారు. జగన్ రాష్ట్రానికి, ఆయన నియోజకవర్గానికి ఏం చేశారో
చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో పోస్టులు వైసీపీ ప్రారంభించిందని అన్నారు. హౌస్‌కు వచ్చి ప్రజాసమస్యలపై మాట్లాడాలని ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. వైసీపీ నాయకులు మాట్లాడ దల్చుకుంటే రాజకీయంగా మాట్లాడాలని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. వైసీపీ ఉన్న 5 సంవత్సరాలు ఎన్ని పరిశ్రమలు తెచ్చారని.. ఈ ఆరు నెలల్లోనే లోకేష్ ఎన్ని తెచ్చారు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఈ రాష్టాన్ని తయారుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం, అమరావతి విషయంలో తాము ఇచ్చిన హామీలు నిలుపుకుంటామని స్పష్టం చేశారు. కోట్లాది రూపాయలు పవన్ కల్యాణ్ రైతులు కోసం సొంత డబ్బులు ఇచ్చారని... వైసీపీ ప్రజల సొమ్మును దిగమింగారంటూ వ్యాఖ్యలు చేశారు. సీబీఎన్, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు.

## నాడు వద్దు.. నేడు ముద్దా..?

హైదరాబాద్: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎల్‌ఆర్ఎస్ వద్దన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడు అధికారంలోకి రాగానే ఎల్‌ఆర్ఎస్ ముద్దు అంటున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత పుట్ట హర్షవర్ధన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో హర్షవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డితో పాటు ఆయన మంత్రివర్గం గతంలో చెప్పినట్టు ఎల్‌ఆర్ఎస్ వంద శాతం ఉచితంగా, తెలంగాణ ప్రజలపై ఎటువంటి భారం పడకుండా, ఎట్లాంటి ఫీజులు వసూలు చేయకుండా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కొత్త పెట్టుబడులు దేవుడెరుగు ఉన్న పెట్టుబడులు తరలిపోతున్నాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో పెట్టుబడులు వస్తే.. రేవంత్ పాలనలో పెట్టుబడులు తరలిపోతున్నాయి. కక్షపూరిత చర్యలు మానుకుని సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టాలి అని సూచించారు. గర్వంగా చెప్తున్నాం.. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్‌గా ఉఉందన్నారు. కేసీఆర్ పాలనలో 9 ఏండ్లలో రూ. 4 లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో మల్టీ నేషనల్ కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో అవినీతి, దోపిడీ, విధ్వంస పాలన నడుస్తోందని ధ్వజమెత్తారు. ప్రీమియర్ ఎనర్జీస్, అమరరాజ లాంటి కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. కాంగ్రెస్ పాలనలో ఆర్‌ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. హైడ్రా వలన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ కుదేలైందని చెప్పారు. గతంలో ఎల్‌ఆర్ఎస్ వద్దన్న కాంగ్రెస్ ఇప్పుడు ఎల్‌ఆర్ఎస్ వసూలు చేస్తోందని.. రెవెన్యూ కోసం గచ్చిబౌలి లాంటి ప్రాంతాల్లో 400 ఎకరాలు అమ్మకానికి పెట్టారని హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు.

### శ్రీవిద్య చదువుకు కేటీఆర్ అండ.. రెండేళ్ల ఫీజు చెల్లింపు

హైదరాబాద్: సరైన పత్రాలు లేకపోవడం హైదరాబాద్ సనత్ నగర్ దాసారం బస్తీకి చెందిన మల్లెల శ్రీవిద్య అడ్మిషన్‌ను స్కూల్ యాజమాన్యం రద్దు చేసింది. బాగా చదువుకోవాలని ఆశపడ్డ శ్రీవిద్యకు ఆధార్ రూపంలో ఎదురైన సమస్య గురించి పత్రికలో వచ్చిన వార్తకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తన కార్యాలయ సిబ్బందిని శ్రీవిద్య ఇంటికి పంపించి తల్లిదండ్రులతో మాట్లాడించారు. ఆధార్, బర్త్ సర్టిఫికేట్ ఇప్పించడంలో సహాయం చేస్తామన్నారు. ఇంతేకాదు శ్రీవిద్య తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న కేటీఆర్, ఆమె చదువు ఆగిపోవద్దనే ఉద్దేశంతో రెండు సంవత్సరాల స్కూల్ ఫీజును చెల్లించారు. భవిష్యత్తులో శ్రీ విద్య చదువుకు అయ్యే ఖర్చులను తానే భరిస్తానని చెప్పారు. కేటీఆర్ చొరవతో సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి అవసరమైన సర్టిఫికెట్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.తమ సమస్య గురించి తెలుసుకుని శ్రీవిద్య జీవితానికి కొత్త వెలుగు అందించిన కేటీఆర్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. పత్రికలో వార్త వచ్చిన తరువాత అధికారులు నామమాత్రంగానే స్పందించారని చెప్పారు. రెండు సంవత్సరాల ఫీజు ముందే కట్టడంతో పాటు భవిష్యత్తులోనే శ్రీవిద్య చదువుకు అయ్యే పూర్తి ఖర్చును భరిస్తానన్న కేటీఆర్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్వీట్

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. కీలక నిందితులుగా ఉన్న మాజీ ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన ప్రభాకర్ రావు, ఒక మీడియా సంస్థ అధినేత శ్రవణ్ కుమార్ అమెరికా నుంచి మరో దేశానికి వెళ్లినట్టు అధికారులు గుర్తించారు. రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేయడానికి కావల్సిన ప్రక్రియను సీఐడీ పూర్తి చేసి సీబీఐకి అందజేసింది. త్వరలోనే సీబీఐ రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనుంది. రెడ్ కార్నర్ నోటీస్ సీబీఐ ఇవ్వగానే ఏ దేశంలో ఉన్న దొరికిపోతారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాద్ పోలీసులు పంపిన రెడ్ కార్నర్ నోటీస్ వినతిని సీబీఐకి సీఐడీ పంపించింది. కాగా.. ఈ కేసులో నిందితులుగా ఉన్న ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్ అమెరికాలో తలదాచుకున్న విషయం తెలిసిందే. వీరిని విచారణ జరిపితే ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు వాస్తవాలు బయటపడతాయని హైదరాబాద్ పోలీసులు భావించారు. అయితే వారిని అమెరికా నుంచి హైదరాబాద్ రప్పించేందుకు.. అలాగే వీరిద్దరినీ తమకు అప్పగించాలని ఇప్పటికే సీబీఐకి సీఐడీ అధికారులు లేఖ రాశారు. సీబీఐకు కావాల్సిన సమాచారాన్ని అందజేశారు. సీబీఐ రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చిన తర్వాత అమెరికాలో ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకోవాలనే ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పుడు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు అమెరికా నుంచి వేరొక దేశానికి పారిపోయారని సమాచారం ఉంది. దీంతో హైదరాబాద్ పోలీసులు, సీఐడీ అధికారులు దీనిపై దృష్టి సారించారు. సీబీఐకి మరో లేఖను రాసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చేందుకు ఇప్పటికే ప్రక్రియ అంతా పూర్తి అయ్యింది. హైదరాబాద్ పోలీసులు సీఐడీకి సమాచారం ఇస్తే.. ఆ ప్రక్రియను పూర్తి చేసిన సీఐడీ.. దాన్ని సీబీఐకి అందజేసింది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చే అధికారం సీబీఐకి ఉన్న నేపథ్యంలో ఈ వారంలోనే రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారి రెడ్ కార్నర్ నోటీసులు ఇస్తే నిందితులు ఏ దేశంలో ఉన్నా కూడా వారిని కస్టడీలోకి తీసుకునే ఛాన్స్ ఉంటుంది. గత కొంతకాలంగా ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముందుకు సాగని పరిస్థితి. ఈ కేసులో అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ ప్రణీత్ రావు, టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీగా పనిచేసిన రాధాకిషన్ రావును అదుపులోకి తీసుకుని విచారణ జరిపి వారిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. కొద్దిరోజుల క్రితమే వీరంతా కూడా బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌ను విచారిస్తే ఇందులో రాజకీయ నేతల ప్రమేయానికి సంబంధించి ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంటుంది. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన వెంటనే వీరిద్దరూ కూడా అమెరికాకు పారిపోయారు. ఇప్పుడు అమెరికా నుంచి మరోదేశానికి పారిపోయారనే సమాచారం హైదరాబాద్ పోలీసులకు అందింది. రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చాక ఏ దేశంలో ఉన్నా కూడా వీరిద్దరినీ అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది.

## స్థానిక సమస్యలపై సిపిఎం పోరుబాట

**కాకినాడ:** స్థానిక సమస్యలపై సీపీఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర శుక్రవారం కాకినాడలోని సుందరయ్య భవన్ వద్ద ప్రారంభమైంది. సీపీఎం నేతలు హరిబాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, ఎం.రాజశేఖర్, క్రాంతి, వి.రాజబాబు, రాజా, తదితరులు ఈ యాత్రలో పాల్గొన్నారు. కాకినాడ రూరల్ తూరంగి మీదుగా తాళ్లరేవు మండలం చొల్లంగి, చోల్లంగి పేట, మట్లపాలెం తదితర ప్రాంతాల్లోని దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలలో సిపిఎం నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోయలేని భారాలు వేస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దుయ్యబట్టారు. తొమ్మిది నెలల పాలనలో కూటమి ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచారని, అదానీ స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని విమర్శించారు. కాకినాడ రూరల్ తూరంగి మీదుగా తాళ్లరేవు మండలం చొల్లంగి, చోల్లంగి పేట, మట్లపాలెం తదితర ప్రాంతాల్లోని దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలలో సిపిఎం నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీల సమస్యతో పాటు, త్రాగునీటి ఇబ్బందులను సిపిఎం బృందానికి స్థానికులు తెలియజేశారు. అనంతరం ఉపాధ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనికి తగిన వేతనాలు రావడం లేదని, పూర్తిస్థాయిలో ఉపాధి పనులు కల్పించడం లేదని ఈ సందర్భంగా పలువురు ఉపాధి కూలీలు సిపిఎం బృందం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. సైకిల్ యాత్ర బృందం మత్స్య కారులను కలుసుకోగా తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్స్యకారులకి తక్షణమే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకినాడకు సముద్రం అతి సమీపంలో
ఉన్న 10 వేల మత్స్యకార కుటుంబాలు సముద్రం మీద ఆధారపడి జీవిస్తున్నాయని, పరిహారం అందించాలని అన్నారు. మండుటెండలో సైతం సైకిల్ యాత్ర ఉత్సాహంగా సాగుతోంది.
సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన ప్రజా చైతన్య యాత్రలను ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి పోరాటాలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కాకినాడ సుందరయ్య భవన్ నుండి సైకిల్ యాత్ర ప్రారంభమైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సైకిల్ యాత్ర కాకినాడ నుండి బయలుదేరి ఈరోజు, రేపు తాళ్లరేవు మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించి ప్రజలను కలిసి స్థానిక సమస్య లను అడిగి తెలుసుకుంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మండలాల్లో, పట్టణ ప్రాంతాల్లో పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి 10 నెలలు గడిచినా ఉపాధి కల్పనపై చిత్తశుద్ధి లేదని, ధరలు అదుపులో ఉండడం లేదన్నారు. మరొకవైపు కరెంట్ చార్జీల భారాలు విపరీతంగా వేస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ గురించి గొప్పగా చెప్పడం తప్ప ఏ ఒక్క హామీ అమలు చేయకపోగా, సంక్షేమ పథకాలకు కోత విధిస్తున్నారని పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలో కూడా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వేసవి తీవ్రత పెరగకుండానే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ప్రజలను చైతన్య పరుస్తూ తమ యాత్రలు 17 వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ప్రజలంతా తమ సమస్యలను సిపిఎం దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం దృష్టికి వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి ఈనెల 22 నుండి 28 వరకు వివిధ రూపాల్లో ఆందోళన చేపడతామన్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్, మే నెలల్లో సమరశీల పోరాటానికి సిద్ధం అవుతామన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జి, కె.ఎస్. శ్రీనివాస్, ఎం. రాజశేఖర్, పలివెల వీరబాబు, సిహెచ్. రాజకుమార్, నీలపాల సూరిబాబు, సిహెచ్. రమణి లతో పాటు డి. క్రాంతి కుమార్, తిరుమలశెట్టి నాగేశ్వర్రావు, కె. సింహాచలం, కె. వీరబాబు, కె. సత్తిరాజు, మలకా రమణ, మేడిశెట్టి వెంకట రమణ, టి. రాజా, జయరాం, భూలక్ష్మి, రెడ్డి, రామకృష్ణ , సుబ్రహ్మణ్యం, కృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.

### బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీలకు ఇవ్వాలి

**ఈటలను వేధించి ఎందుకు బటయకు పంపారు**

**బీసీలపై కవిత మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది : ఎంపీ రఘునందన్‌రావు**

సిద్ధిపేట,: రాజకీయ లబ్ధికోసం బీసీలపై ప్రేమ ఉన్నట్టు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతున్నారు.. తప్ప బీసీలకు అన్యాయం చేసింది బీఆర్ఎస్ పార్టీనేనని ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. కవితకు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్‌తో మాట్లాడి పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీకి ఇప్పించాలని కవితకు సవాల్ విసిరారు. బీసీలకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శలు చేశారు. గజ్వేల్ పట్టణంలో శుక్రవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. శాసనసభలో పార్టీ ప్రతిపక్ష నాయకుడిని బీసీ నేతకు ఇవ్వండి. శాసన మండలిలో కూడా మరో బీసీ నేతకు ఇవ్వాలని ఛాలెంజ్ చేశారు. ఇచ్చిన నాలుగు మంత్రి పదవులు బీసీలకు ఎందుకు ఇవ్వరని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఈటెల రాజేందర్ బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు బీసీల్లో పెద్ద సామాజిక వర్గానికి చెందిన ఈటెలను మధ్యలోనే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేసీఆర్ కుటుంబానికి పదవులు కావాలి.. మరి బీసీలకు పదవులు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ రోజు ఫామ్‌హౌస్ చర్చలో కేసీఆర్‌తో తాను చెప్పిన విషయంపై కవిత మాట్లాడాలని సవాల్ విసిరారు.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

# సంపాదకీయం

## మహిళలకు అగ్రాసనంతోనే అభ్వృద్ధి !

ఏటా ప్రపంచ మహిళా మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నా..భారత్‌లో మాత్రం ఇంకా మహిళా సాధికారత రావడం లేదు. మహిళను విలాసవస్తువుగానే చూస్తున్నారు. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా..సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వ మే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందన డంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. మహిళల రక్షణకు మరిన్ని కఠిన చట్టాలు తీసుకుని వస్తే తప్ప వారికి రక్షణ కల్పించలేం. హత్యలు, అత్యాచారాలు నిరోధానికి పాలకులు కఠినంగా వ్యవహరించడం లేదు.మహిళలను గౌరవించే మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సందే. ఘనత వహించిన మోడీకి ఇవన్నీ తెలియనివి కాదు. మహిళా బిల్లును ఆమోదించినా..అది అందని ద్రాక్షగా మిగిలింది. జనాభా లెక్కల సేకరణ తరవాత డీ లిమిటేషన్‌తో దానికి లంకె పెట్టారు. దీంతో మరో రెండుమూడేళ్లు వేచిచూడక తప్పదు. ప్రధానంగా మహిళలకు ఉద్యోగ,ఉపాధి హామీల్లో పెద్దపీట వేయాలి. అలాగే వారికి ఉచిత విద్యను అందచేయాలి. ఉన్నత చదువులకు వెళ్లే వారికి వడ్డీరహిత రుణాలు అందించాలి. మహిళా సదస్సులు నిర్వహిస్తూ....మహిళల గురించి గొప్పగా చెప్పుకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కకనీసం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ప్రత్యేకంగా ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. తక్షణం మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో రాజకీయ లబ్ది పొందానలన్న బిజెపి ఎత్తుగడ మాత్రం ఫలించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుంటున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. చట్టసభల్లో కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉంటే బాగుండేది. కానీ అలా జరగడంలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకుంటున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.. అమ్మాయి కనిపిస్తే అత్యాచారం చేయడమే లక్ష్యంగా మృగాళ్లు చెలరేగి పోతున్నారు. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్ధం చేయాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలి.

భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా తగినంతగా ప్రోత్సాహం మాత్రం దక్కడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగ దొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అసెంబ్లీ,పార్లమెంటుల్లో మాత్రం రిజర్వేషన్ల దక్కితేనే మరింతగా రాణిస్తారు. వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారం అవుతున్నాం. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. అన్నిరంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించి నప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. అలాగే చదువుకునే అమ్మాయిలకు ఉచిత విద్యా రుణాలు అందాలి. అలాగే వారి ఉన్నత విద్యకు ప్రభుత్వాలు చేయూత నివ్వాలి. బేటీపడావో . . బేటీ బచావో నినాదం కార్యరూపం దాల్చాలి. మహిళలను విలాసవస్తువుగా చూసే సంస్కృతిపై కఠినంగా వ్యవహరించాలి. అత్యాచారాలు, వేధింపులపై కఠినంగా వ్యవహరించేలా చట్టాలు రావాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికార పక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన మన సంస్కృతిని ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవభావంతో సాగాలి. విద్యా,క్రీడా, సాంస్కృతిక రంగాల్లో వారిని ముందుకు నడిపించేలా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం ఆశించిన మహిళాభ్యుదయం సాకారం అవుతుంది. అలాగే మహిళల పట్ల అకృత్యాలకు పాల్పడే మృగాళ్లను కఠినంగా శిక్షించాలి. అవసరమైతే ఉరిశిక్షలకు కూడా వెనకాడరాదు. వరకట్న వేధింపులు వంటివి లేకుండా చూడాలి. పనిప్రదేశాల్లో రోణ కల్పించాలి. ఇవన్నీ కూడా అమలుకు కఠిన చట్టాలే శరణ్యం.

## మహిళలకు అగ్రాసనంతోనే అభ్వృద్ధి !

ఏటా ప్రపంచ మహిళా మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నా..భారత్‌లో మాత్రం ఇంకా మహిళా సాధికారత రావడం లేదు. మహిళను విలాసవస్తువుగానే చూస్తున్నారు. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా..సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వ మే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందన డంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. మహిళల రక్షణకు మరిన్ని కఠిన చట్టాలు తీసుకుని వస్తే తప్ప వారికి రక్షణ కల్పించలేం. హత్యలు, అత్యాచారాలు నిరోధానికి పాలకులు కఠినంగా వ్యవహరించడం లేదు.మహిళలను గౌరవించే మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సందే. ఘనత వహించిన మోడీకి ఇవన్నీ తెలియనివి కాదు. మహిళా బిల్లును ఆమోదించినా..అది అందని ద్రాక్షగా మిగిలింది. జనాభా లెక్కల సేకరణ తరవాత డీ లిమిటేషన్‌తో దానికి లంకె పెట్టారు. దీంతో మరో రెండుమూడేళ్లు వేచిచూడక తప్పదు. ప్రధానంగా మహిళలకు ఉద్యోగ,ఉపాధి హామీల్లో పెద్దపీట వేయాలి. అలాగే వారికి ఉచిత విద్యను అందచేయాలి. ఉన్నత చదువులకు వెళ్లే వారికి వడ్డీరహిత రుణాలు అందించాలి. మహిళా సదస్సులు నిర్వహిస్తూ....మహిళల గురించి గొప్పగా చెప్పుకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కకనీసం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ప్రత్యేకంగా ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. తక్షణం మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో రాజకీయ లబ్ది పొందానలన్న బిజెపి ఎత్తుగడ మాత్రం ఫలించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుంటున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. చట్టసభల్లో కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉంటే బాగుండేది. కానీ అలా జరగడంలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకుంటున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.

## ఎం.డి. పుత్తుర్ నుండి మంగళం వరకు టి టి డి నిధులతో వేసే పైప్ లైన్ సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేసి నీటి కొరత లేకుండా చూడాలి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,మార్చి 7**

: ఎం.డి. పుత్తుర్ నుండి మంగళం వరకు టి టి డి నిధులతో వేసే పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, నీటి కొరత లేకుండా చూడాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య తో కలిసి టి టి డి పైప్ లైన్ పనుల పై జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేస్తూ భవిష్యత్ లో టి టి డి సంస్థలకు మరియు మున్సిపల్ కార్పోరేషన్ కు




మంచి నీటి సరఫరా కొరత లేకుండా చూడాలన్నారు. పైప్ లైన్ పనులను మున్సిపల్ కమిషనర్, ఏపీఐఐసి అధికారులు సమన్వయం చేసుకొని టి టి డి నిధులతో వేసే పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. టి టి డి పైప్ లైన్ సంబంధించిన మ్యాప్ లను పరిశీలించి, నీటి సమస్యల పరిష్కారానికి సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్ డి ఓ భాను ప్రకాష్ రెడ్డి, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, డిప్యూటీ జోనల్ మేనేజర్ రాంబాబు, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ ఈ శ్యామ్ సుందర్, ఈ ఈ తులసి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పంగుళూరి సీతమ్మ భూముల్లో అభివృద్ధికి కృషి చేస్తాము - ఆలయ అధ్యక్షులు పామిడి సత్యనారాయణ శెట్టి

### ధర్మబద్ధంగా అభివృద్ధికి సహకరిస్తున్నాము - కన్యాకా ఇన్ ఫ్రా సాంస్థ మహేష్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, మార్చ్ 07**

శ్రీమతి పంగుళూరి సీతమ్మ వీలునామా సాధన దిశగా అభివృద్ధి కార్యక్రమాల కోసం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని తిరుపతి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు పామిడి సత్యనారాయణ శెట్టి అన్నారు. తిరుపతి కొత్తవీధిలోని ఆలయంలో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో సత్యనారాయణ శెట్టి, కన్యకా ఇన్ ఫ్రా సంస్థ ఎం.డి మహేష్ కొండూరి మాట్లాడారు. ముందుగా సత్యనారాయణ శెట్టి మాట్లాడుతూ ఇది వరకు వున్న



అడ్డంకులు, అవరోధాల్ని అధిగమించి సీతమ్మ నగర్ అభివృద్ధికి ఆలయ ధర్మకర్తల మండలి పూర్తి స్థాయిలో కట్టుబడి వుందన్నారు. సీతమ్మనగర్లో 102 అడుగుల ఎతైన శ్రీవాసవీ అమ్మవారి శిలా విగ్రహం, స్వర్ణ వాసవీ మాత అమ్మవారి ఆలయ నిర్మాణం,కళ్యాణమండపం, ఆర్యవైశ్య విద్యార్థుల కోసం పాఠశాల, వసతిగృహ నిర్మాణాలు చేయడంతో పాటు ఆర్థిక వనరుల సమీకరణ వీలునామా నియమావళికి అనుగుణంగా ఇతరాత్ర స్థల కేటాయింపులు కేవలం కౌలుకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేగాని భూ విక్రయాలు, కోట్లాది రూపాయలు స్వాహా చేయడంలాంటివి వుండవని, కొందరు భూములను ఆక్రమించుకోవాలనే ఉద్దేశాలతో తమపై తప్పుడు ఆరోపణలు చేయడం, అభివృద్ధికి పాటుపడుతున్న తమను తప్పించాలనే కుతంత్రాలతో తప్పుడు కేసులు బనాయించడం చేస్తున్నారని, ఇలాంటి బెదిరింపులకు తాము బెదరమని స్పష్టం చేస్తూ సీతమ్మ భూములను పరిరక్షిస్తునే అభివృద్ధికి బాటలు వేస్తామని సత్యనారాయణ శెట్టి తెలిపారు. కన్యాక ఇన్ ఫ్రా సంస్థ ఎం.డి మహేష్ కొండూరి మాట్లాడుతూ వీలునామా నియమవాలి ప్రకారమే సీతమ్మ భూముల్లో తాము కొంత స్థలాన్ని లీజుకు తీసుకొన్నామని, పి.ఎస్.మాల్ నిర్మాణం చేయాల్సి వుందన్నారు. కొత్తవీధిలోని ప్రస్తుతం శిధిల దశకు చేరుకున్న కళ్యాణమండపం విడిది భవనం పునర్ నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించడం తమ అదృష్టమన్నారు. పి.ఎస్.మాల్ పేరిట ఎలాంటి నిధుల దుర్వినియోగం తాము చేయలేదని కన్యకా ఇన్ ఫ్రా సంస్థ ఎం.డి మహేష్ కొండూరి స్పష్టం చేసారు.

## మహిళల భాగస్వామ్యంతో సమాజంలో సంపదను సృష్టించవచ్చు

**సమాజంలో కుటుంబ వ్యవస్థకు మూలం స్త్రీ**


**జ్ఞానం మనిషిని ఉన్నత స్థానాల్లో నిలబెడుతుంది**

**టీటీడీ అదనపు ఈవో శ్రీ సి హెచ్ వెంకయ్య చౌదరి**

**మహతిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**12 మందికి పద్మావతి అవార్డులు ప్రదానం**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, మార్చ్ 07**



మహిళల భాగస్వామ్యంతో సమాజంలో సంపదను సృష్టించవచ్చని, జ్ఞాన సంపదకు మించిన సంపద లేదని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి హెచ్ వెంకయ్య చౌదరి పేర్కొన్నారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు ఈవో మాట్లాడుతూ, భారతీయ నాగరికత మొదలైనప్పటి నుండి మహిళలకే పెద్దపీట వేశారని, సృష్టికి మూలం స్త్రీ అని, కుటుంబాన్ని ముందుండి నడపగల శక్తి మాతృమూర్తి సొంతమని పేర్కొన్నారు. భారతీయ సమాజం మొదట్లో మాతృస్వామిక వ్యవస్థగా ఉండేదని, క్రమంగా పితృస్వామిక వ్యవస్థగా మారిందని చెప్పారు. వర్తమాన సమాజంలో మహిళలు ఆయా రంగాల్లో ఎంతో ప్రావీణ్యం సంపాదించి ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు. పురుషాధిక్య సమాజంలో ఉన్న మహిళలు జ్ఞానానికి మరింత పదును పెట్టాలని, జ్ఞానం మనిషిని తారాస్థాయికి తీసుకెళుతుందని, ఇందుకోసం పాఠ్యపుస్తకాలతో పాటు ప్రపంచ జ్ఞానాన్ని అందించే ఇతర పుస్తకాలను అధ్యయనం చేయాలన్నారు. విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమన్నారు. టీటీడీ ఉద్యోగినులు తమ ఇంటిని చక్కబెట్టుకున్న విధంగానే, సంస్థ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేయడానికి కృషి చేయాలని కోరారు. మహిళలు ఉన్నత హోదాలలో వుంటే అవినీతిని కట్టడి చేయవచ్చని తెలిపారు. టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి రంగశ్రీ మాట్లాడుతూ, సనాతన ధర్మంలో మహిళకు పూజనీయమైన స్థానం ఉందని, స్త్రీని దేవతగా పూజించడం ఇక్కడ మాత్రమే ఉందన్నారు. మహిళలు విద్యావంతులైతే ఆ కుటుంబం, సమాజం అభివృద్ధి సాధిస్తాయని చెప్పారు. మహిళలు జ్ఞానాన్ని అలవరచుకుని స్త్రీ పురుష సమానత్వాన్ని చాటాలన్నారు. సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించగలరన్నారు.టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి జానకీ దేవి మాట్లాడుతూ, మహిళలు రాజ్యపాలనతో పాటు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతున్నారని తెలియజేశారు. పురుషులు బుద్ధితో ఆలోచిస్తే, మహిళలు హృదయంతో ఆలోచించి పాలన సాగిస్తారని చెప్పారు. మహిళ విజయం వెనుక కుటుంబం ప్రోత్సాహం తప్పక ఉంటుందన్నారు. అంతరిక్ష యానం నుంచి యుద్ధరంగం వరకు అన్నింటా మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని మాట్లాడారు. ప్రముఖ వైద్యులు డా.రేఖ మాట్లాడుతూ, ఎవరి జీవితానికి వారే కర్త, కర్మ, క్రియలని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని మహిళలు ఇతరులపై ఆధారపడకుండా తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలన్నారు. మహిళలు మాససికంగా శారీరకంగా, ధృడంగా ఉంటేనే సంపూర్ణంగా శక్తివంతురాలు అవుతుందన్నారు. శారీరక శ్రమ లేకుంటే చిన్న వయస్సులోనే డయాబెటిస్, బిపి, కొలెస్ట్రల్, థైరయిడ్ తదితర సమస్యలు వస్తున్నాయని, కావున ప్రతి ఒక్కరు వ్యాయామం తప్పనిసరిగా చేయాలని సూచించారు. ప్రముఖ వక్త శ్రీమతి రాజేశ్వరి మాట్లాడుతూ, మనకు మొదటి దైవం తల్లి అని, హైందవ సనాతన సంస్కృతిలో మహిళకు విశేషమైన స్థానం ఉందని చెప్పారు. టీటీడీ కళాశాలల అధ్యాపకులు మరింత శ్రద్ధతో పనిచేసి విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్, ల్యాబ్‌టాప్ తగ్గించి, పుస్తకాలు చక్కగా చదువుకొని టీటీడీకి మంచి పేరు తీసుకురావాలని, జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని కోరారు. హైదరాబాద్ సిఎస్‌బి ఐఏఎస్ అకాడమి డైరెక్టర్ శ్రీమతి బాలాలత మాట్లాడుతూ, వివిధ రంగాల్లో ఉన్నతస్థాయికి చేరుకున్న మహిళలతో ఉపన్యాస కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వల్ల మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు స్ఫూర్తి పొంది మరింత రాణించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సమాజంలో విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. మహిళలను గౌరవించుకోవడానికి మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. అర్జున్ అవార్డు గ్రహిత జీవనజీ దీప్తి మాట్లాడుతూ, ఆకాశంలో సగంగా మహిళలను భావిస్తారని, అదేవిధంగా అన్ని రంగాల్లో సగభాగం ఉండేలా ఎదగాలని కోరారు. ఆశయం బలంగా ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల పట్ల జరుగుతున్న వివక్షను రూపుమాపేందుకు చైతన్యవంతులు కావాలన్నారు. అమ్మ నిశ్శబ్దమైన శ్రమ అని, అమ్మ కళ్లతోనే ప్రపంచాన్ని చూస్తా%ా

## పుష్పను తల తన్నేలా బేతంచెర్లలో అక్రమ కలప సామ్రాజ్యం

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**

బేతంచెర్ల మండలంలో గోరుమాను కొండ, సీతారామపురం,ఎంబాయ్ ముద్దవరం,ముసలాయి చెరువు,పెండెకల్, రేపల్లె,వీరాయి పల్లె,తదితర గ్రామల సమీపంలో విస్తారంగా అడవులు ఉండడంతో మండలానికి చెందిన ఒక యువకుడు పుష్ప రేంజ్ కి ఏమాత్రం తగ్గకుండా,తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకొని,యథేచ్ఛగా అక్రమంగా కలపను తరలిస్తూ,అడవులను ఖాళీ చేస్తున్నాడు.అటవీ ప్రాంతాల్లోఉన్న చెట్లను ముక్కలు,ముక్కలుగా కట్ చేసి లారీలు,ట్రాక్టర్లలో యదేచ్ఛగా అక్రమ కలపను దొంగిలించి తీసుకుపోతున్నా ,ఈ పుష్ప అటవీ దొంగ ను ఏమి చేయకుండా సంబంధిత శాఖ అధికారులే కాపాడుతూ ఎక్కడ కేసులు నమోదు కాకుండా జాగ్రత్తలు పడడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.వీటిలోభాగంగానే శుక్రవారం రేపల్లె సమీపంలోని అడవిలోనుంచి వస్తున్న ఏపీ39టిటి6651 అనే నంబర్ గల మినీ లారీని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమణారెడ్డి తన బృందంతో వెళ్లి సీజ్ చేశారు.అయితే మీనీ లారీలో పెద్దపెద్ద దొంగలు ఉండగా సదరు అధికారి మాత్రం వంట చెరకు అని చెప్పడం గమనార్హం.అడవుల్లోఉన్న నారేప,నీరుద్ధి,ఇనుముద్ది,టేకు,సోమ వంటి చెట్లను నిబంధనలకు విరుద్ధంగా నరక కూడదని ఉన్నా ఆ యువకుడు అడవులే తమకు ధనార్జనను తెచ్చి పెట్టె కల్పతరువు గా భావించి, అక్షయ పాత్రలా అడవులలోఉన్న కలపను తరలించి సొమ్ము చేసుకుంటున్నాడు.అక్రమ కలపను తరలించే దొంగల ముఠాకు పుష్ప అయినా ఆ యువకుడికి అధికారులు,రాజకీయ నాయకుల అండదండలు,ఆదరణ పుష్కలంగా ఉండడం మండల ప్రజలను ఆగ్రహానికి గురి చేస్తుంది.ఈ అక్రమ కలపను ఇటుకల బట్టీలకు, కలపను సొమ్ము చేసుకునే గోడౌన్లకు ఇదేచ్ఛగా తరలిస్తూ పుష్ప రేంజ్ ని తలదన్నేలా తన సామ్రాజ్యాన్ని విస్తరించాడు.కాగా ఇదే యువకుడు తన సామ్రాజ్యాన్ని విస్తరించే భాగం లో కలపను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నా ,అడవుల విస్తీర్ణం





ప్రస్వార్థకంగా మారుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం కొసమెరుపు.కాగా పట్టుబడ్డ మినీ లారీని అధికారులు పోలీస్ స్టేషన్ కు లేదా సంబంధిత ఫారెస్ట్ శాఖ కార్యాలయానికి తరలించాల్సి ఉన్న ఒక ప్రైవేట్ కలప గోడౌన్ కు తరలించడం గమనార్హం.

ఉత్తేజిత దినపత్రిక

# చైతన్యానికి..... చిరునామా ఆమె...!









**ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ**

**పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు**

**ఉద్యోగాలు.. రాజకీయాల్లో తమదైన ముద్ర**

**పాలనలో దూసుకుపోతున్న మహిళా అధికారులు**

**ప్రోత్సహిస్తే ఆకాశమే హద్దుగా విజయాలు**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి మార్చి 7**

-: సమాజంలో మహిళల స్థానం ఉన్నతమైంది .ఎన్నో రంగాల్లో తమదైన ముద్ర వేస్తూ పురుషులకు దీటుగా అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారు. ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నారు. ఇంటా.. బయట ఉండే సమస్యలు అధిగమిస్తూ లక్ష్యసాధనలో అసాధారణ ప్రతిభ కనబరుస్తున్నారు. సామాజిక సేవలో సైతం సరిలేరు మీకెవ్వరూ అన్న చందంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వివిధ రంగాల్లో ఉంటూ విశిష్ట సేవలందిస్తున్న మహిళలపై అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సూర్య మేజర్ న్యూస్ లో ప్రత్యేక కథనం. పట్టణ, మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోనూ పురుషులతో పాటు సమానంగా మహిళలు రాణిస్తున్నారు. విద్యా ,వ్యాపార, రాజకీయ, సాహితీ , క్రీడా ఇలా ఏ రంగంలోనైనా చూసినా మహిళలదే అగ్రస్థానం. ఒక మహిళ గృహిణిగా, తల్లిగా, చెల్లిగా, ఉద్యోగినిగా, ప్రజాప్రతినిధిగా అన్ని రంగాలలో ప్రతిభావంతులుగా ఎలా పని చేస్తున్నారో వారి మాటల్లోనే తెలుసుకుందాం..

**ఆత్మవిశ్వాసంతో ముందుకు..**
**మందడి వాణి 26 .కౌన్సిలర్**
**నందికొట్కూర్ పట్టణం**

.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి. ప్రస్తుతం 26వ వార్డు కౌన్సిలర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. భర్త రవీంద్రారెడ్డి సహకారంతో ప్రభుత్వ తరపున జరిగే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ నా వార్డులో నెలకొన్న సమస్యలపై గళం విప్పుతూ నన్ను గెలిపించిన వార్డు ప్రజలకు తన వంతు సేవ చేస్తానని తెలిపారు.

**ఆడపిల్లల పట్ల వివక్ష వద్దు..**
**వెంకటేశ్వరమ్మ ఐసిడిఎస్ సూపర్వైజర్**
**నందికొట్కూరు రూరల్**

ఆడపిల్లల పట్ల వివక్షత చూపరాదు. తల్లిదండ్రులు ఆడ ,మగ అనే తేడా లేకుండా చిన్నప్పటి నుండే సమానంగా పెంచాలి. సామాజిక మారిపో ఇంటి నుంచి ప్రారంభం కావాలి. బాలికలు చదువుకున్నట్లయితే సమాజం త్వరత గతిన అభివృద్ధి చెందుతుంది. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. మహిళల కోసం అనేక చట్టాలు హక్కులు ఉన్నాయి తెలుసుకోవాలి.

**మహిళలకు అండగా పోలీసు వ్యవస్థ.**
**మేరీ జయంతి ..ఏఎస్ఐ..**
**బ్రాహ్మణ కొట్కూర్ పోలీస్ స్టేషన్**

నేటి సమాజంలో మహిళలు ధైర్యంగా వివిధ రంగాలలో ముందుకు దూసుకెళ్లేందుకు పోలీస్ వ్యవస్థ అండగా ఉంటుంది. అన్నీ తెలిస్తే సంఘటన జరిగినప్పుడు న్యాయ పరంగా ఎదుర్కొనే వీలుంటుంది. మహిళలు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ఒక లక్ష్యంతో చదివి బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. మహిళలు ధైర్యంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావచ్చు అని మహిళా రక్షణ కోసం పోలీసులు నిరంతరం సహకారం అందజేస్తారు.

**మహిళలు సొంత నిర్ణయాలు తీసుకోవాలి.**
**శెట్టిపల్లి ..బేబీ మున్సిపల్ కమిషనర్**
**నందికొట్కూరు ..**

మహిళలు ఎలాంటి సమస్య అయినా సొంత నిర్ణయం తీసుకోనే స్థాయికి ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళల్లో నిరక్షరాస్యత నుండి అక్షరాస్యతగా పెరిగిన రోజే పట్టణ ,గ్రామీణ ప్రాంతాలలో నిజమైన అభివృద్ధి కనిపిస్తుంది

**ధైర్యంగా పోరాడాలి..**
**పి .వేణు మాధురి .. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ**
**నందికొట్కూరు**

బాలికలు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానిని సాధించడానికి ముందడుగు వేయాలని. ఈ ప్రయాణంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని దీటుగా ఎదుర్కొని ముందుకు సాగాలి.

**వివిధ రంగాలలో రాణించాలి..%రి**
**కె. రాజేశ్వరి దేవి.. వ్యాయామ ఉపాధ్యా రాలు**
**వడ్డెమాన్జి**

నేటి సమాజంలో మహిళలు. పురుషులతో పాటు సమానంగా వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. బాలికలను తల్లిదండ్రులు ఉన్నత చదువులు చదివిస్తే చాలు వారి కాళ్లపై వారి జీవించడంతో పాటు పదిమందికి జీవన ఉపాధి కల్పిస్తారు. బాలికలను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో విజయాలు సాధించగలరు.

## డాలీ ఛాయ్ వాలాతో బిల్ గేట్స్..



నాగ్‌పూర్‌కి చెందిన డాలీ ఛాయ్ వాలా స్టైల్‌కి ఫిదా అయ్యారు బిలియనీర్, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్. ప్రస్తుతం బిల్ గేట్స్, డాలీ ఛాయ్ వాలా వీడియో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. వన్ ఛాయ్ ప్లీజ్ అంటూ గేట్స్ అండగడం.. డాల్ ఛాయ్ వాలా తనదైన స్టైల్ లో ఛాయ్ చేసి ఇవ్వడం ఆ వీడియోలో చూడొచ్చు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, అపర కుబేరుడు బిల్ గేట్స్ ఇటీవల ఇండియాలో పర్యటించారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన ఈ పర్యటన అనంతరం ఇన్‌స్టా గ్రామ్‌లో పోస్ట్ చేసిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అందులో బిల్ గేట్స్ తో నాగ్‌పూర్‌కి చెందిన డాలీ ఛాయ్ వాలా ఉన్నారు. డాలీ ఛాయ్ వాలా స్టైల్‌కి ఫిదా అయిపోయిన బిల్ గేట్స్.. వన్ చాయ్ ప్లీస్ అంటూ అతని వద్దకు వెళ్లి టీ తాగారు. ఇప్పుడు ఈ వీడియో తెగ వైరల్‌గా మారింది.

తనదైన శైలిలో ఛాయ్ తయారు చేసి హీరో స్టైల్ లో సర్వ్ చేసే ఫేమస్ ఛాయ్ వాలా డాలీ టీ స్టాల్ వద్ద బిల్ గేట్స్ ఛాయ్ తాగారు. వన్ ఛాయ్ ప్లీజ్ అంటూ ప్రత్యేకంగా టీ తయారు చేయించుకుని ఆస్వాదించారు. భారత్ లో ఎక్కడికి వెళ్లినా ఇన్నోవేషన్ కనిపిస్తుందని, సింపుల్ టీ తయారు చేసేటప్పుడు కూడా.. అంటూ క్యాప్షన్ ఇస్తూ ఈ వీడియోను బిల్ గేట్స్ తన ఇన్‌స్టా పేజీలో షేర్ చేశారు. ఈ వీడియో ఇప్పుడు తెగ చక్కర్లు కొడుతోంది. ఇది నిజమేనా, బిల్ గేట్స్ నిజంగానే డాలీ ఛాయ్ వాలా టీ స్టాల్ వద్దకు వెళ్లి టీ తాగారా? అని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. మరికొందరు. ఇది డీప్ ఫేక్, లేదా ఏఐ జనరేటివి వీడియో అయి ఉంటుందని, లేకపోతే బిల్ గేట్స్ వచ్చి టీ తాగడమేంటని ఎవరికి వచ్చినట్లు వారు కామెంట్లు చేస్తున్నారు.

బిల్ గేట్స్ షేర్ చేసిన వీడియోను సుమారు 41 లక్షల మంది లైక్ చేశారు. అంటే ఏ స్థాయిలో అది సోషల్ మీడియాలో వైరల్ అయిందో ఊహించవచ్చు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ లో రవీంద్రనాథ్ ఠాగూర్ మార్గ్ లో డాలీ టీ స్టాల్ ఉంది. అతడి వేషధారణ, ప్రత్యేకంగా టీ తయారు చేసే విధానం, టీ గ్లాస్ అందించే స్టైల్, సిగరెట్లు అందించే స్టైల్ తో సోషల్ మీడియలో పాపులర్ గా మారిపోయాడు. అతనికి 10 వేల మందికిపైగా ఫాలోవర్లు ఉన్నారు. అతని టీ తయారీ విధానంపై సోషల్ మీడియాలో చాలా వీడియోలు ఉన్నాయి. ఈ క్రమంలోనే బిల్ గేట్స్ దృష్టిని ఆకర్షించినట్లు తెలుస్తోంది.

అయితే, తాను టీ సర్వ్ చేసింది బిల్ గేట్స్ అని మొదట తెలియదని డాలీ చెప్పడం గమనార్హం. తాను హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్ కి వెళ్లిన తర్వాత బిల్ గేట్స్ షేర్ చేసిన ఈ వీడియోను చూశానని, అప్పుడే తాను టీ సర్వ్ చేసింది బిల్ గేట్స్ కి అని తెలిసిందన్నాడు. తనను టీ తయారు చేసేందుకు హైదరాబాద్ పిలిచారని, బిల్ గేట్స్ వచ్చినప్పుడు ఎవరో ఫారెనర్ అయి ఉంటారని భావించినట్లు ఓ వార్తా సంస్థతో తెలిపాడు డాలీ. కానీ, నిజంగా ఆయన బిల్ గేట్స్ అని తనకు అస్సలు ఐడియా లేదన్నాడు. ఆయనే అని తెలిశాక చాలా సంతోషంగా ఉందన్నాడు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి టీ తయారు చేసి ఇవ్వాలని కోరుకుంటున్నట్లు డాలీ ఛాయ్ వాలా చెప్పుకొచ్చాడు.

## కారు లోన్ కావాలా? ఏ బ్యాంకులో వడ్డీ రేట్లు ఎంతెంత?

మీరు లోన్ తీసుకుని కారు కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? ఏ బ్యాంకులో తక్కువ వడ్డీ రేటు ఉందో తెలుసుకోవాలనుకుంటున్నారా? అయితే ఇది మీకోసమే. కారు లోన్లపై వివిధ బ్యాంకులు వసూలు చేసే వడ్డీ రేట్ల జాబితా ఇప్పుడు మనం తెలుసుకుందాం.


మన దేశంలో కార్లు కొనేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. సొంత ఇల్లు, కారు అనేది సగటు భారతీయుడి కల. ఈ కొత్త ఏడాది 2024, జనవరి నెలలో దేశవ్యాప్తంగా ఏకంగా 3.94 లక్షల కార్ల విక్రయాలు జరిగాయంటేనే తెలుస్తోంది ఏ స్థాయిలో కార్లకు డిమాండ్ ఉందో అని. ఇందుకు చాలా కారణాలే ఉన్నాయి. అందులో ప్రధానమైనది దాదాపు అన్ని బ్యాంకులు కార్ల కొనుగోలుకు విరివిగా లోన్లు మంజూరు చేయడం. తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తుండడం అని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. బ్యాంకులు క్రెడిట్ స్కోర్ 750, అంత కంటే ఎక్కువగా ఉన్న వారికి తక్కువ వడ్డీకే లోన్స్ ఇస్తున్నాయి. అలాగే చాలా బ్యాంకులు కారు ఆన్ రోడ్ ధలో 80 శాతం నుంచి 90 శాతం వరకు రుణాలు ఇస్తున్నాయి. దీంతో కొత్త కారు కొనుగోలు చేయాలని భావిస్తున్న వారు ఈజీగా లోన్ పొంది తమ కలను నెరవేర్చుకుంటారు. మీరు కూడా కొత్త కారు కొనుగోలు చేయాలనుకుంటే బ్యాంకులు విధించే వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజలు, రీపేమెంట్ ఛార్జీల వంటి వాటి గురించి తెలుసుకోవడం మంచిద. ఇప్పుడు వివిధ బ్యాంకుల్లో కారు లోన్లపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. కెనరా బ్యాంకులో కారు లోన్లపై వార్షిక వడ్డీ రేటు 8.70 శాతంగా ఉంది.



యూనియన్ బ్యాంకులో కారు రుణాలపై సంవత్సరానికి వడ్డీ రేటు 8.70 శాతం నుంచి మొదలవుతోంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కారు లోన్లపై వార్షిక వడ్డీ 8.75 శాతం నుంచి ప్రారంభమవుతుంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కారు రుణాలపై వడ్డీ రేట్లు 8.75 శాతం నుంచి ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడీబీఐ బ్యాంకులో కారు లోన్ వడ్డీ రేట్లు 8.80 శాతంగా ఉన్నాయి. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఫెడర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో కారు రుణాలపై వడ్డీ రేట్లు 8.85 శాతం నుంచి మొదలవుతున్నాయి.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లో వడ్డీ రేటు 8.95 శాతంగా ఉంది. కర్ణాటక బ్యాంకులో కారు లోన్ వడ్డీ 8.98 శాతం నుంచి ప్రారంభమవుతోంది. ఐసీఐఎఐ బ్యాంకులో కారు రుణాలపై వడ్డీ రేటు 9.10 శాతంగా ఉంది. యాక్సిస్ బ్యాంకులో కారు లోన్ వడ్డీ రేటు 8.20 శాతం నుంచి మొదలవుతోంది. సౌత్ ఇండియన్ బ్యాంకులో కారు లోన్ వడ్డీ 9.27 శాతంగా ఉంది. కరూర్ వైశ్యా బ్యాంకులో కారు రుణాలపై వడ్డీ రేట్లు 9.55 శాతం నుంచి ప్రారంభమవుతున్నాయి. తమిళనాడు మర్కంటైల్ బ్యాంకులో వడ్డీ రేటు 10.70 శాతంగా ఉన్నాయి.

## కోటీశ్వరుల్ని చేసిన సిప్..



మీరు ప్రతి నెలా సంపాదన నుంచి ఏమైనా పొదుపు చేస్తున్నారా? దీనిని పెట్టుబడులకు మళ్లిస్తున్నారా? అయితే మ్యూచువల్ ఫండ్లలో సిప్ విధానంలో మదుపు చేస్తే దీర్ఘకాలంలో మంచి రిటర్న్లు అందుకోవచ్చు. నెలకు కొంత మొత్తంలో పెట్టుబడి పెట్టుకుంటూ పోతే కొన్నేళ్లలోనే ఎన్నో రెట్ల రాబడి వస్తుంది.

ఇలా సిప్ విధానంలో కోటీశ్వరుల్ని చేసిన ఒక ఫండ్ గురించి చూద్దాం. మీరు చిన్నప్పుడు చక్రవడ్డీ (కాంపౌండ్ ఇంట్రెస్ట్) గురించి వినే ఉంటారు. ఇక్కడ తొలుత అసలుపై వడ్డీ వర్తిస్తే.. రెండో సంవత్సరంలో అసలుకు వచ్చిన వడ్డీ.. అసలు అవుతుంది. మళ్లీ దీనిపై వడ్డీ వస్తుంది. ఇలా ఏటా అసలు, వడ్డీ పెరుగుకుంటూ పోతూనే ఉంటుంది. దీంతో బంపర్ రిటర్న్లు అందుకోవచ్చు. ఇక మ్యూచువల్ ఫండ్లలో ఇలా కాంపౌండ్ ఇంట్రెస్ట్‌తోనే రిటర్న్లు ఎక్కువ వస్తాయని చెప్పొచ్చు. ప్రముఖ శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ కాంపౌండింగ్‌ను ప్రపంచ ఎనిమిదో వింతగా అభివర్ణించారు. ఇదో మ్యాజిక్ అని చెబుతుంటారు నిపుణులు. అందుకే ఎక్కువ రాబడి అందుకునేందుకు చాలా మంది మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులపై ఆసక్తి చూపిస్తుంటారు.

ఇలా కాంపౌండ్ ఇంట్రెస్ట్‌తో ఇన్వెస్టర్ల తలరాత మార్చిన ఒక మిడ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్ గురించి తెలుసుకుందాం. మ్యూచువల్ ఫండ్లలో సిప్ విధానంపై చాలా మంది ఇంట్రెస్ట్ ఉంటుంది. ఇక్కడ ప్రతి నెలా కొంత మొత్తంలో పెట్టుబడి పెట్టుకుంటూ పోవొచ్చు. ఎడెల్‌వీస్ మిడ్ క్యాప్ ఫండ్ సగటున ఏడాదికి 20.1 శాతం చొప్పున రిటర్న్లు ఇచ్చింది. ఇది లాంఛ్ అయి 16 సంవత్సరాలు అయింది.

నెలకు రూ. 10 వేల చొప్పున ఈ ఫండ్‌లో సిప్ ద్వారా పెట్టుబడి పెట్టుకుంటూ పోయినవారికి గణనీయమైన లాభాలు వచ్చాయి. ఏడాది వ్యవధిలో 52 శాతం రిటర్న్లు ఇవ్వగా.. మూడేళ్లలో 27 శాతం చొప్పున రిటర్న్లు ఇచ్చింది. నెలకు రూ. 10 వేలతో ఏడాదికి చూస్తే రూ.1.20 లక్షల పెట్టుబడిని రూ. 1.51 లక్షలు చేసింది.

ఇలాగే మూడేళ్లలో అయితే 27.2 శాతం చొప్పున రిటర్న్లు ప్రకారం మీ పెట్టుబడి రూ.3.6 లక్షలు కాగా.. చేతికి రూ. 5.33 లక్షలొచ్చాయి. అదే ఐదేళ్లలో చూస్తే నెలకు రూ. 10 వేల చొప్పున పెట్టుబడి రూ. 6 లక్షలు అవుతుంది. ఇక్కడ వార్షిక ప్రాతిపదికన 29.13 శాతం రాబడి రాగా.. చేతికి రూ. 12.26 లక్షలు వచ్చాయి. ఇక్కడ పెట్టుబడి రెట్టింపు అయిందని చెప్పొచ్చు. కాంపౌండ్ ఇంట్రెస్ట్ మ్యాజిక్ సమయం గడుస్తుంటే తెలుస్తుంటుంది. ఎన్ని సంవత్సరాలు ఎక్కువగా పెట్టుబడి పెడితే అంత ఎక్కువ లాభం పొందే అవకాశం ఉంటుంది. ఇక ఈ స్కీం 2007 డిసెంబర్‌లో లాంఛ్ అయింది. అంటే 16 సంవత్సరాలు గడిచాయి. అప్పుడు ఈ ఫండ్‌లో నెలకు రూ. 10 వేల సిప్ ప్రారంభించిన వారి పెట్టుబడి ఇప్పుడు రూ. 19.2 లక్షలకు చేరింది. ఇక్కడ సగటున 20.1 శాతం రిటర్న్లు చొప్పున చేతికి రూ. 1.20 కోట్లు వచ్చాయి. దాదాపు పెట్టుబడి 6 రెట్లు పెరగడం విశేషం.

## పీఎం కిసాన్ 16 విడత రూ.2 వేలు మీకు రాలేదా?

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 16వ విడత సాయం విడుదల చేసింది కేంద్రం. 9 కోట్ల మందికిపైగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. ఓసారి చూసుకుని సరిచేసుకోండి మరి. మిమ్మల్ని అర్థం చేసుకోవడంలో మాకు సహాయపడండి, ఇది మా కంటెంట్‌ను మరింత బాగా అందించడంలో సహాయపడు తుంది. గత నెల ఫిబ్రవరి 28, 2024 రోజున మహారాష్ట్రలోని యావత్మాల్ పర్యటన సందర్భంగా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 16వ విడత సాయం విడుదల చేశారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ. 9 కోట్ల మందికిపైగా రైతుల ఖతాల్లో రూ.21 వేల కోట్లు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జమ చేశారు. అయితే, చాలా మంది రైతుల ఖాతాల్లో డబ్బులు పడలేదని తెలుస్తోంది. మీకు కూడా పీఎం కిసాన్ 16వ విడత డబ్బులు అందలేదా? అయితే, అందుకు గల కారణాలేంటో తెలుసుకోవాలనుకుంటున్నా రా? మీకు 16 విడత సాయం అందకపోవడానికి ఈ 10 కారణాల్లో ఏదో ఒకటి అయి ఉంటుంది. ఓసారి చెక్ చేసుకుని సరి చేసుకోండి. పీఎం కిసాన్ సాయం అందకపోవడానికి కారణాలు.. డూప్లికేట్ బెనిఫిషియరీ పేరు ఉండడం.. కేవైసీ పూర్తి చేయకపోవడం మినహాయింపు కేటగిరీలో ఉన్న రైతులు అయి ఉండడం దరఖాస్తు చేసుకున్నప్పుడు బ్యాంక్ కోడ్ తప్పుగా ఎంటర్ చేయడం.. బ్యాంక్ ఖాత నిలిచిపోవడం లేదా పని చేయకపోవడం, ఖాతా ట్రాన్స్‌ఫర్, ఫ్రీజ్ కావడం లబ్ధిదారుడి ఆధార్ నంబర్ బ్యాంకు ఖాతాతో లింక్ చేయకపోవడం.. కచ్చితంగా ఇవ్వాల్సిన సమాచారం అందించకపోవడం... బ్యాంక్, పోస్టాఫీసు పేరు తప్పుగా అందించడం... లబ్ధిదారుడి అకౌంట్ నంబర్ అనేది బెనిఫిషియరీ కోడ్, స్కీమ్‌కి అనుగుణంగా లేకపోవడం బ్యాంక్ అకౌంట్, ఆధారం నంబర్ అనేది ఇన్‌వాలిడ్ గా ఉండడం ఫిర్యాదు ఎలా చేయాలి? పీఎం కిసాన్ 16 విడత సాయం అందుకునేందుకు అర్హత ఉన్నప్పటికీ రూ.2 వేలు అందని రైతులు ఉంటే వారు పీఎం కిసాన్ హెల్ప్ డెస్క్ ద్వారా ఫిర్యాదు ఫైల్ చేయవచ్చు. వారంలో సోమవారం నుంచి శుక్రవారం వరకు ఎప్పుడైనా కంప్లైయింట్ చేయవచ్చు. అలాగే ఇ-మెయిల్ ద్వారా మీ సమస్యను రిజిస్టర్ చేయవచ్చు. అలాగే పీఎం కిసాన్ హెల్ప్ లైన్ నంబర్లు 155261 / 011-24300606, పీఎం కిసాన్ టోల్ ఫ్రీ నంబర్ 1800-115-526 ద్వారా మీరు మీ సమస్యను వివరించి పరిష్కరించుకోవ చ్చు. కొన్ని రోజుల్లోనే మీ బెల్లీ ఫ్యాట్ ని తగ్గించుకోండి.కేవైసీ పూర్తి చేయడం ఎలా? ఇప్పటికీ ఇంకా కేవైసీ పూర్తి చేయని వారు వెంటనే పూర్తి చేసుకోవడం మంచిది. అందులో పీఎం కిసాన్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా ఓటీపీ ఆధారితి ఈ-కేవైసీ పూర్తి చేయవచ్చు. సమీపంలోని కామన్ సర్వీసె సెంటర్‌కి వెళ్లి బయోమెట్రిక్ ఆధారిత ఇ-కేవైసీ చేయవచ్చు. అలాగే పీఎం కిసాన్ మొబైల్ యాప్ ద్వారా ఫేస్ అథెంటికేషన్ ద్వారా ఇ-కేవైసీ పూర్తి చేయవచ్చు.

# తిరుపతిలో సర్వదర్శనం టోకెన్ల జారీ బంద్!..

**రథసప్తమి రోజున పలు ఆర్జిత సేవలను ఏకాంతంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. అలాగే బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేసినట్లు వెల్లడించారు.**





తిరుమలలో రథ సప్తమి వేడుకలకు సర్వం సిద్ధమవుతోంది. ఫిబ్రవరి నాలుగో తేదీన రథసప్తమి వేడుకలు జరగనున్నాయి. ఆ ఒక్కరోజే ఏడు వాహనాలపై శ్రీవారు భక్తులకు దర్శనమిస్తారు. ఈ నేపథ్యంలో తిరుమలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే టీటీడీ ధర్మకర్తల మండలి శుక్రవారం సమావేశమైంది. రథసప్తమి ఏర్పాట్లపై చర్చించింది. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో పెట్టుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని టీటీడీ నిర్ణయించింది.

రథసప్తమి వేడుకలకు తిరుమల ముస్తాబవుతోంది. ఫిబ్రవరి నాలుగో తేదీన తిరుమల శ్రీవారి ఆలయంలో రథసప్తమి వేడుకలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ ధర్మకర్తల మండలి శుక్రవారం సమావేశమైంది. వైకుంఠ ద్వార దర్శనాల టోకెన్ల జారీ సందర్భంగా.. తిరుపతిలో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో తిరుపతి తొక్కిసలాట ఘటన దృష్టిలో ఉంచుకొని రథసప్తమి కోసం టీటీడీ పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది. రథసప్తమి ఏర్పాట్లపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు.. శుక్రవారం టీటీడీ పాలకమండలితో భేటీ అయ్యారు.

మరోవైపు రథసప్తమి సందర్భంగా తిరుమలకు రెండు లక్షల మంది వచ్చే అవకాశం ఉండటంతో టీటీడీ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. రథసప్తమి సందర్భంగా ఫిబ్రవరి 4వ తేదీన ఉదయం 5:30 నుంచి 8 గంటల వరకు సూర్యప్రభ వాహనసేవ జరుగుతుంది. అలాగే ఏడు వాహనాలపై విహరిస్తూ ఆ రోజు శ్రీవారు దర్శనమిస్తారు. వాహన సేవలన్నీ ఒకే రోజు చూసే అవకాశం ఉండటంతో భక్తులు పెద్దసంఖ్యలో తిరుమలకు వచ్చే అవకాశం ఉంది. రథ సప్తమి రోజున భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని పలు ఆర్జిత సేవలు, దర్శనాల విషయంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.

ధర్మకర్తల మండలి సమావేశం అనంతరం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఈ వివరాలు వెల్లడించారు.

రథసప్తమి రోజున పలు ఆర్జిత సేవలను ఏకాంతంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. అలాగే బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేసినట్లు వెల్లడించారు. ఫిబ్రవరి మూడో తేదీన తిరుపతిలో జారీ చేసే సర్వదర్శనం టోకెన్ల జారీని రద్దు చేస్తున్నట్లు టీటీడీ ఛైర్మన్ వివరించారు. రూ.300 ప్రత్యేక దర్శన టిక్కెట్లు కలిగిన భక్తులు నిర్దేశిత సమయానికి దర్శనానికి రావాలని సూచించారు. నేరుగా వచ్చే భక్తులను వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌ల ద్వారా శ్రీవారి దర్శనానికి పంపిస్తారు. మరోవైపు గ్యాలరీలో వెళ్ళే భక్తుల కోసం ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను కూడా టీటీడీ ఏర్పాటు చేసింది. మాడవీధుల్లో వాహన సేవలను చూసేందుకు వేచి ఉండే భక్తులకు నిరంతరాయంగా ఆహార, పానీయాలు అందించనున్నారు.

రథసప్తమి రోజున ఆలయం చుట్టూ సీనియర్ అధికారులతో పర్యవేక్షణ జరగనుంది. భక్తుల కోసం ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేశారు. అలాగే ఎనిమిది లక్షల లడ్డూలను బఫర్ స్టాక్‌లో ఉంచినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ఇక తిరుపతి తొక్కిసలాట ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరుగుతోందని టీటీడీ ఛైర్మన్ వివరించారు. మరోవైపు తిరుమలలో శ్రీవారి భక్తుల రద్దీ సాధారణంగా ఉంది గురువారం రోజున తిరుమల శ్రీవారిని 51,349 మంది భక్తులు దర్శించుకున్నారు. 14,082 మంది తలనీలాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా గురువారం శ్రీవారి హుండీ ద్వారా రూ.3.65 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. శ్రీవారి ఉచిత దర్శనానికి 8 గంటల సమయం పడుతోందని వివరించారు.

## నెరవేరబోతున్న ఎన్నో ఏళ్ల కల

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమకు ఇచ్చిన మరో హామీని నెరవేర్చుతోంది. కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటులో కీలక ముందడుగు పడింది. కర్నూలు జిల్లా కలెక్టర్‌కు రంజిత్ బాషాకు హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) శ్రీనివాస శివరాం ఈ నెల 29న ఓ లేఖ రాశారు. అందులో కోర్టు కాంప్లెక్స్, కోర్టు గదులు, సిబ్బంది గదులు కావాలని పేర్కొన్నారు. అంతేకాదు 15 మంది న్యాయమూర్తులకు సరిపడా మౌలిక సదుపాయాలు, న్యాయమూర్తులు, కోర్టు సిబ్బందికి నివాస వసతి, న్యాయవాదులకు వసతి సౌకర్యాల పూర్తి సమాచారాన్ని ఈ నెల 30లోపు అత్యవసరంగా భావించి తమ ముందు ఉంచాలన్నారు హైకోర్టు రిజిస్ట్రార్. తాను ఈ వివరాలను హైకోర్టు న్యాయమూర్తుల కమిటీకి అందించాలన్నారు.

హైకోర్టు రిజిస్ట్రార్ రాసిన ఈ లేఖపై కర్నూలు కలెక్టర్ రంజిత్ బాషా వెంటనే స్పందించారు. ఆ లేఖలో ప్రస్తావించిన విధంగా వసతుల కోసం.. రోడ్లు, భవనాలశాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఆర్డీవోలకు మరో లేఖ రాశారు. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన లేఖలో ఉన్న విధంగా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వ/ప్రైవేట్ భవనాలను పరిశీలించి తనకు నివేదిక ఇవ్వాలని కోరారు. ఈ ప్రక్రియ ప్రారంభంకావడంతో.. త్వరలోనే హైకోర్టు శాశ్వత బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేస్తారనే చర్చ జరుగుతోంది.

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ముందు ప్రజాగళం కార్యక్రమంలో.. కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని కూటమి నేతలు చెప్పారు. ఇప్పుడు ఆ హామీని నెరవేర్చే దిశగా అడుగులుపడుతున్నాయి.. బెంచ్ ఏర్పాటు కోసం కేబినెట్ సమావేశంలో, అసెంబ్లీలో తీర్మానం చేశారు.


'కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రతిపాదనపై అభిప్రాయాలను తెలిపేందుకు కాంపిటెంట్ అథారిటీ (హైకోర్టు న్యాయమూర్తులు-ఫుల్ కోర్ట్) ముందు ఈ వ్యవహారాన్ని ఉంచాలని' గతేడాది అక్టోబరు 28న రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ (ఆర్జీ)కు లేఖ రాశారు. ఈ మేరకు కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై.. హైకోర్టు సీనియర్ జడ్జిలతో ఓ కమిటీని సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీలో జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు, జస్టిస్ ఎన్.జయసూర్య, జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ రవినాథ్ తిల్హరీలు ఉన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు, జడ్జిలు, అధికారులు, సిబ్బందికి అవసరమైన భవనాల వేటలో ఉన్నారు. అయితే అందుబాటులో ఉన్న కొన్ని భవనాల వివరాలను అధికారులు పంపినట్లు తెలుస్తోంది.

2014లో రాష్ట్ర విభజన తర్వాత అమరావతిని రాజధానిగా చేయడంతో.. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది.

అప్పుడు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆ తర్వాత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మూడు రాజధానుల అంశం తెరపైకి తెచ్చింది.. హైకోర్టును కర్నూలులో ఏర్పాటు చేస్తామని చెప్పింది.. కానీ కుదరలేదు. కూటమి ఎన్నికల సమయంలో హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటు చేస్తామని చెప్పింది. ఆ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోంది. భవనాలను గుర్తించిన తర్వాత బెంచ్ ఏర్పాటుపై ఏర్పాట్లు మొదలయ్యే అవకాశం ఉంది.

# అమరావతి ఓఆర్ఆర్.. ఈ రూట్‌లో ఆరు లైన్లతో






అమరావతి అవుటర్ రింగ్‌రోడ్డు పనులకు సంబంధించి అడుగులు వేగంగా పడుతున్నాయి. ఈ మేరకు అలైన్‌మెంట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. నాలుగు చోట్ల మార్పుల తర్వాత అలైన్‌మెంట్ ఫైనల్ చేసినట్లు సమాచారం. మరో వారంలో కేంద్ర నుంచి ఆదేశాలు వస్తాయని.. పనుల్ని మరింత వేగం చేస్తామంటున్నారు అధికారులు. మొత్తం 189.4 కిలోమీటర్లు ఆరు లైన్లుగా ఔటర్ రింగ్ల రోడ్డును ప్లాన్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఓవైపు అభివృద్ధి పనులు కొనసాగుతుండగా.. మరోవైపు రాజధానికి కనెక్టివిటీ పెంచే ప్రాజెక్టుల పనుల్ని వేగవంతం చేస్తోంది. అమరావతికి గేమ్ ఛేంజర్ వంటి ఔటర్ రింగు రోడ్డు నిర్మాణం దిశగా అడుగులు పడుతున్నాయి. అమరావతి %ూ==%కు సంబంధించి కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖకు చెందిన అలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. కాకపోతే ఈ అలైన్‌మెంట్‌లో నాలుగు చోట్ల స్వల్ప మార్పులు సూచించినట్లు సమాచారం. ఏపీ ప్రభుత్వం కూడా ఆ నాలుగు మార్పుల్ని చేసి కేంద్రానికి మళ్లీ ప్రతిపాదనలు పంపించినట్లు తెలిసింది. ఈ మేరకు గ్రీన్ సిగ్నల్ వచ్చేసిందని.. మరో వారం అధికారికంగా కేంద్రం నుంచి ఆదేశాలు వస్తాయని ఎన్‌హెచ్ఏఐ వర్గాలు చెబుతున్నాయి.

కేంద్రం ఫైనల్‌గా ఆమోదించిన ఔటర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ప్రకారం.. మొత్తం 189.4 కిలోమీటర్లు ఆరు లైన్లుగా ఫైనల్ అయ్యింది. అమరావతికి గేమ్ ఛేంజర్ వంటి ఈ ఓఆర్ఆర్ నిర్మాణ వ్యయం మొత్తం రూ.16,310 కోట్లుగా అంచనా వేశారు. ఈ %ూ==% గుంటూరుతో పాటుగా కృష్ణా జల్లాల్లోని 22 మండలాల పరిధిలోని 87 గ్రామాల మీదుగా వెళుతుంది. ఈ ఔటర్ రింగ్ రోడ్డు మొత్తం 11 విభాగాలుగా, 3 దశల్లో నిర్మించనున్నారు. ఈ మేరకు ప్రధాన నగరాలైన గుంటూరు, విజయవాడతో పాటుగా మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తెనాలిలు అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోకి రానున్నాయి. అటు కృష్ణాజిల్లాలోని గన్నవరం, ఉయ్యూరు, మైలవరం, నూజివీడు ప్రాంతాలకు సమీపంలో ఉంటుంది. ఈ ఔటర్ రింగ్ రోడ్డు అమరావతికి కీలకంగా మారబోతోంది.

ఇటీవల ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై ఎన్‌హెచ్ఏఐ అధికారులు ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై డ్రోన్ సర్వే చేయగా ఒకటి, రెండు చోట్ల నిర్మాణాలు, గోడౌన్, చేపల చెరువులు ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు అలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ కృష్ణా, గుంటూరు జిల్లాల్లో నాలుగు చోట్ల మార్పులు చేయాలని సూచించింది. అలాగే ఈ తూర్పు భాగంలో కృష్ణాజిల్లా వల్లూరుపాలెం-గుంటూరు జిల్లా మున్నంగి మధ్య 4.8 కి.మీ మేర ఒక బ్రిడ్జి.. పల్నాడు జిల్లా బలుసుపాడు-కృష్ణాజిల్లా మున్నలూరు మధ్య 3.150 కిలో మీటర్లు మేర మరో బ్రిడ్జి నిర్మాణం చేయనున్నారు.

అమరావతి సంబంధించి భూసేకరణ, సివిల్ వర్క్‌లకు కలిపి అయ్యే ఈ మొత్తాన్ని కేంద్రం భరిస్తుంది. ఏపీ ప్రభుత్వం తరఫున ఈ ఔటర్ నిర్మాణానికి వినియోగించే సిమెంటు, స్టీలు తదితరాలకు రాష్ట్ర జీఎస్.. అలాగే కంకర, గ్రావెల్, ఇసుకపై సీనరేజి ఫీజును కూడా మినయిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలోనే హామీ ఇచ్చారు. ఈ నిర్ణయంతో ప్రాజెక్టు వ్యయంలో రూ.1,156 కోట్ల మేర భారం తగ్గుతుందంటున్నారు. కేంద్రం నుంచి ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌కు ఆదేశాలు రాగానే పనులు మొదలుపెడతామంటున్నారు అధికారులు.

# పింఛన్లు తీసుకునే వారికి ప్రతి నెలా ఈ రూల్..



ఏపీ ప్రభుత్వం ఫిబ్రవరి 1న పింఛన్ డబ్బుల్ని విడుదల చేయనుంది. అయితే ఈ నెలలో పింఛన్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి నెలలో రెండు రోజుల పాటూ ( ప్రతి నెలా 1, 2 తేదీల్లో) పింఛన్ డబ్బుల్ని పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం రావడంతో ఫిబ్రవరి 3న పింఛన్ అందజేస్తారు.

ఏపీలో వాళ్లకు రెండ్రోజులు పింఛన్

ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్ అందుకునేవారికి ముఖ్యమైన గమనిక. ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం కావడంతో.. ఫిబ్రవరి నెల పింఛన్ పంపిణీ 1వతేదీ, 3వ తేదీల్లో ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా పింఛను తీసుకుంటున్నవారు ఈ విషయాన్ని గమనించాలి. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ పంపిణీకి సంబంధించి.. సెలవు దినాలు వస్తే కీలకమైన నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి ప్రభుత్వం ప్రతి నెలా 1వ తేదీని పింఛన్ పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఒకవేళ ఎవరైనా ఒకటో తేదీన పింఛన్ తీసుకోకపోతే.. ఆ మరుసటి రోజు (2వ తేదీ) పింఛన్ అందిస్తారు. అంటే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం.. ప్రతి నెలా 1,2 తేదీల్లో పింఛన్ పంపిణీ పంపిణీ ఉంటుంది.

అలాగే పింఛన్ పంపిణీ చేసే ఒకటో తేదీ సెలవు / ఆదివారం కనుక వస్తే.. గత నెల చివరి పని దినం రోజు పింఛన్ డబ్బుల్ని ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ఒకవేళ నెలలో 2వ తేదీ సాధారణ సెలవు / ఆదివారం అయితే ఆ తర్వాత పని దినం రోజు పింఛన్ డబ్బుల్ని అందజేస్తారు. ఉదాహరణకు జనవరి 1 సెలవు దినం కావడంతో ప్రభుత్వం డిసెంబర్ 31న పింఛన్ డబ్బుల్ని పంపిణీ చేసింది. అలాగే జనవరి 1న న్యూ ఇయర్ కావడంతో.. ఆ రోజు పింఛన్ పంపిణీ కుదరకపోవడంతో.. జనవరి 2న పింఛన్ పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. అంటే డిసెంబర్ 31న, జనవరి 2 తేదీల్లో పింఛన్ పంపిణీ చేశారు. (డిసెంబర్ 31న పింఛన్ డబ్బులు తీసుకోలేనివారికి). ఈ నెలలో కూడా ఫిబ్రవరి 2 ఆదివారం కావడంతో.. ఫిబ్రవరి 1న పింఛన్ తీసుకోలేని వారికి ఫిబ్రవరి మూడో తేదీన డబ్బులు అందజేస్తారు. మరోవైపు ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల తనిఖీలను చేపట్టిన సంగతి తెలిసిందే. మెడికల్ కేటగిరీ, దివ్యాంగుల కేటగిరీలో పింఛన్‌లను అందుకుంటున్నవారిలో అనర్హుల్ని గుర్తించే పనిలో ఉంది. ఈ మేరకు ప్రత్యేక టీమ్‌లు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు చేపట్టాయి. ముందుగా మెడికల్ కేటగిరీలో తనిఖీలు చేపట్టారు.. అవి ముగియగానే దివ్యాంగుల కేటగిరీలో పింఛన్‌లు అందుకుంటున్నవారిలో అనర్హుల్ని గుర్తించనున్నారు. గత ప్రభుత్వ హయాంలో భారీగా అనర్హులకు పింఛన్‌లు పంపిణీ చేశారనే ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు తనిఖీలు మొదలు పెట్టారు. అలాగే కొత్త పింఛన్‌లకు దరఖాస్తుల్ని త్వరలోనే స్వీకరించనున్నారు.. ఓ వైపు అనర్హుల్ని ఏరివేసే ప్రక్రియను కొనసాగిస్తూనే.. అర్హత ఉండి పింఛన్ తీసుకోలేకపోతున్నవారికి న్యాయం చేస్తామని చెబుతోంది ప్రభుత్వం. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ అందిస్తామని చెబుతోంది.

## కేంద్రానికి మద్దతు ఉపసంహరించుకోవాలి..




కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు ఏపీకి ప్రత్యేక హోదా గురించి ప్రశ్నించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. హోదా ఇవ్వకపోతే తక్షణమే కేంద్రానికి మద్దతును ఉపసంహరించుకోవాలన్నారు.

కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు ఏపీకి ప్రత్యేక హోదా గురించి ప్రశ్నించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. హోదా ఇవ్వకపోతే తక్షతణమే కేంద్రానికి మద్దతును ఉపసంహరించుకోవాలన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే కేంద్రాన్ని ప్రత్యేక హోదాపై నిలదీయాలని చంద్రబాబుకు రాసిన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు. మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న నరేంద్ర మోదీ రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి పార్టీ ఎంపీలు తమ గళాన్ని విప్పాలని సూచించారు. 10 ఏళ్లు హోదా ఇస్తామని ప్రధాని హామీని ప్రశ్నించాలన్నారు. కూటమి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోతే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని హెచ్చరించారు. 2014లో బీజేపీ ప్రత్యేక హోదా ఇస్తుందని ఎన్డీయేలో భాగస్వామ్యమై కేంద్ర క్యాబినెట్‌లో పదవులు అనుభవించారని, ప్రస్తుత కేంద్ర మంత్రి వర్గంలోనూ ప్రాతినిధ్యం అనుభవి స్తున్న దృష్ట్యా హోదాపై స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అప్పుల్ల ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని చెప్పే మీరు హోదాతోనే సంపద సృష్టి జరుగుతుందని తెలుసుకోకపోవడం మీ అవివేకానికి నిదర్శనమని విమర్శించారు.

## వెంకన్న కొండ కింద..
## గుట్టుచప్పుడు కాకుండా..

తిరుపతిలో ఎక్సైజ్ పోలీసులు భారీగా నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రైల్వేకోడూరులో దొరికిన నకిలీ మద్యంపై దర్యాప్తు జరిపిన పోలీసులకు తిరుపతిలో లింక్ దొరికింది. దీంతో తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల్లో పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో తిరుపతిలోని దామినేడు ఎన్టీఆర్ కాలనీలో భారీగా మద్యం దొరికింది. 23 క్యాన్లలో ఉంచిన 800 లీటర్లకుపైగా మద్యం, భారీగా ఖాళీ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. దీని వెనుక ఉన్న అసలు సూత్రధారి వెంకటరమణ కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో భారీగా నకిలీ మద్యం పట్టుబడింది. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరులో ఇటీవల నకిలీ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ లింకు ఆధారంగా దర్యాప్తు చేసిన పోలీసులకు తిరుపతి సమీపంలో




భారీగా నకిలీ మద్యం తయారు చేస్తున్న వ్యవహారం తెలిసింది. వివరాల్లోకి వెళ్తే.. నకిలీ మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో జనవరి 29న అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నకిలీ లేబుళ్లు అతికించి నకిలీ మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అనంతరం సీక్రెట్ ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు.. 591 బాటిళ్ల నకిలీ మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వీరి విచారణలో పలు కీలక విషయాలు తెలిశాయి. తిరుపతి సమీపంలో నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది.

ఈ సమాచారం ఆధారంగా పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో తిరుపతి సమీపంలోని, దామినేడు ఎన్టీఆర్ కాలనీలో నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు గుర్తించారు. నకిలీ మద్యం తయారీకి సంబంధించి భారీగా మెటీరియల్‌ను గుర్తించారు. ఈ ప్రాంతంలో నకిలీ మద్యం తయారుచేసి ఇతర ప్రాంతాలకు సరఫరా అవుతున్నట్లు గుర్తించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అలాగే ఈ నకిలీ మద్యం తయారీ వెనుక వెంకటరమణ అనే 45 ఏళ్ల వ్యక్తి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇతని కోసం గాలిస్తున్నారు. ఘటనాస్థలి నుంచి 805 లీటర్ల మద్యం, 6600 ఖాళీ బాటిల్స్, పలు బ్రాండ్ల నకిలీ లేబుల్స్ స్వాధీనం చేసుకున్నారు,

ఎస్వీ యూనివర్సిటీలో చిరుత సంచారం

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. యూనివర్సిటీలోని లైబ్రరీ వెనుక ప్రాంతంలో ఓ చిరుత.. జింక, కుక్కను చంపి లాక్కెళ్ళినట్లు తెలిసింది. జింక, కుక్క అవశేషాలను విద్యార్థులు గుర్తించారు. వెంటనే అటవీశాఖ అధికారులకు శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ సిబ్బంది సమాచారం అందించారు. చిరుత సంచారం వార్తలతో ఎస్వీయూలోని హెచ్, ఐ బ్లాక్ హాస్టళ్లలో ఉన్న విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు ఇటీవలే తిరుమల శిలాతోరణంలో చిరుత కనిపించడం, తాజాగా తిరుపతి ఎస్వీయురీలో చిరుత సంచారం వార్తల నేపథ్యంలో విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దీనిపై అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి.. చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## టీడీపీకి ప్రముఖ వ్యాపారవేత్త భారీ విరాళం..



తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి కోసం భారీ విరాళం అందించారు. జనచైతన్య శ్రేష్ఠ గ్రూప్స్ అధినేత మాదల చైతన్య మంచి మనసుతో విరాళం అందజేశారు. చైతన్య కార్యకర్తల సంక్షేమ నిధి కోసం రూ.25 లక్షల విరాళం అందించారు. టీడీపీ కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటున్న ఏకైక పార్టీ అన్నారు. తెలుగు దేశం పార్టీ కోసం భారీ విరాళం అందింది. 'తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి కోసం జనచైతన్య శ్రేష్ఠ గ్రూప్స్ అధినేత మాదల చైతన్య రూ.25 లక్షలు చెక్కును అందజేశారు. కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటున్న ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే. కార్యకర్తల సంక్షేమానికి తన వంతుగా సహాయం చేయడానికి ముందుకు వచ్చిన జనచైతన్య శ్రేష్ఠ గ్రూప్స్ అధినేత మాదల చైతన్యకు అభినందనలు'అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు. మరోవైపు రాష్ట్రానికి చెందిన, వివిధ సమస్యలతో ఆర్థిక సాయానికి అర్జీలు పెట్టుకున్న బాధితులకు తెలుగు దేశం పార్టీ ఎన్నారై విభాగం అండగా నిలిచింది.. మొత్తం 11 మంది బాధితులకు మొత్తం రూ. 2.50 లక్షల్ని టీడీపీ ఎన్నారై నేత కాట్రగడ్డ హరిచంద్ ఇచ్చారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ డబ్బుల్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు చేతుల బాధితులకు అందజేశారు.

'పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో సంబంధిత జిల్లాల ఇంఛార్జ్ మంత్రులతో సమావేశం అయ్యాను. కృష్ణా మరియు గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి గా పోటీ చేస్తున్న ఆలపాటి రాజా, తూర్పు గోదావరి – పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి గా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి ఇంఛార్జ్ మంత్రులు పూర్తి బాధ్యత తీసుకోవాలని కోరాను. సాధారణ ఎన్నికలను ఎంత ప్రతిష్ఠాత్మక ంగా తీసుకున్నమో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా అంతే సీరియస్‌గా తీసుకోవాలి' అన్నారు. 'ప్రతి ఓటరును పార్టీ శ్రేణులు నేరుగా కలవాలి, సోషల్ మీడియా పెద్ద ఎత్తున వినియోగించుకోవాలి, పట్టణ ప్రాంతాల్లో ఉండే పట్టభద్రుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పాను.ఏడు నెలల్లోనే రూ.6,33,568 కోట్లు పెట్టుబడులు తీసుకురావడం తద్వారా 4,10,125 మంది యువత రానున్న ఉద్యోగ అవకాశాల గురించి వివరించాలి. ఏడేళ్ల తరువాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లింపులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యా వ్యవస్థ లో తీసుకొస్తున్న మార్పులు, ఉన్నత విద్య ను గాడిన పెట్టేందుకు విసీల నియామకం, రిక్రూట్మెంట్, తదితర అంశాల గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని వివరించాను' అన్నారు.

# బరువు తగ్గాలా.. ఈ పండు తినండి..





ప్రకృతి మనకి అందించే పండ్లు, కూరగాయలు ఆరోగ్యానికి చాలా మంచివి. అలాంటి ఓ పండ్ల గురించి తెలుసుకుందాం. అధిక బరువు కారణంగా ఆరోగ్యానికి చాలా నష్టం. ఎన్నో సమస్యలొస్తాయి. దీనిని తగ్గించుకునేందుకు ఇంటి చిట్కాల దగ్గర్నుంచి జిమ్ వర్కౌట్స్ దాకా చాలా ప్రయత్నిస్తారు కొంతమంది. అలాంటివారు ఫుడ్‌లో కూడా కొన్ని మార్పులు చేయాలి. కొన్ని ఫుడ్స్‌ని తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్ అవుతుంది. అందులో భాగంగా ఈరోజు సపోటా తింటే బరువు తగ్గడంలో ఎలా హెల్ప్ అవుతుందో తెలుసుకుందాం. ఈ పండ్లు తియ్యగా ఉంటాయి. కాబట్టి, ఎక్కువ కేలరీలు ఉంటాయని అందరూ అనుకుంటారు. కానీ, మిగతా పండ్లతో పోలిస్తే ఇందులో కేలరీలు చాలా తక్కువ. దీంతో కేలరీల గురించి ఆలోచించకుండా వీటిని హ్యాపీగా తినొచ్చు. దీంతో బరువు తగ్గుతారు.

సపోటల్లోని చక్కెర కంటెంట్ రక్తంలో చక్కెర స్థాయిలపై ఎలాంటి ప్రభావం చూపించదు. అంతే కాకుండా తక్షణ శక్తిని అందిస్తుంది. దీంతో పాటు, ఇందులోని విటమిన్స్, ఖనిజాలు ఆరోగ్యకరమైన జీర్ణక్రియకి హెల్ప్ అవుతాయి. ఇది కేలరీలను బర్న్ చేయడానికి హెల్ప్ అవుతుంది.

జీర్ణవ్యవస్థ.. సపోటల్లో ఎక్కువగా ఫైబర్, విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. జీర్ణవ్యవ స్థని హెల్దీగా ఉంచుతాయి. కడుపులో మంట రాకుండా చూస్తాయి. తీసుకున్న ఆహారం సక్రమంగా జీర్ణ మయ్యేలాచేసి మలబద్ధకం నుండి ఉపశమనాన్ని ఇస్తుంది. దీంతో కడుపు ఆరోగ్యం బాగుంటుంది.

పోషకాలు.. బరువు తగ్గాలనుకునేవారు డైట్ ఫాలో అయ్యేటప్పుడు విటమిన్స్, మినరల్స్ లోపం రాకుండా పోషకాహారం తీసుకోవాలి. కాబట్టి, విటమిన్, ఎ, విటమిన్ సి, పొటాషియం, ఫోలేట్ వంటి పోషకాలు ఎక్కువగా ఉండే ఈ పండ్లు తింటే జీవక్రియ పెరిగి కొవ్వు కరిగి బరువు తగ్గడంలో హెల్ప్ అవుతాయి.

# షాంపూలో దీనిని కలిపి తలస్నానం చేస్తే....

ఎండాకాలంలో అందాన్ని కాపాడుకోవడం ఓ విధంగా చెప్పాలంటే టాస్క్ అని చెప్పొచ్చు. మరీ ముఖ్యంగా జుట్టుని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి. జుట్టుని కాపాడుకోవాలి. పొడుగ్గా పెంచుకోవాలని అందరికీ ఉంటుంది. కానీ, కొన్ని కారణాల వల్ల జుట్టు అనుకున్నట్లుగా పెరగదు అందరికీ. అందులో వాతావరణ మార్పులు కూడా ఒకటి. ఈ నేపథ్యంలోనే ఎండాకాలంలో జుట్టుని ఆరోగ్యంగా కాపాడుకోవడమనేది ముఖ్యమైన పని. ఈ సీజన్‌లో హెయిర్ రొటీన్ అనేది చాలా ముఖ్యం. మరి అవేంటో తెలుసుకోండి. ఎండాకాలంలో రెగ్యులర్‌గా తలస్నానం చేయాలి. దీనిని అస్సలు నెగ్లెక్ట్ చేయొద్దు. మీ జుట్టుని చక్కగా క్లీన్ చేస్తుంటే అది హెల్దీగా మారుతుంది. అదే విధంగా, చలికాలంలో వచ్చే చెమటని కూడా దూరం చేసుకోవచ్చు. రెగ్యులర్‌గా అయితే, వారానికి రెండు, మూడుసార్లు తలస్నానం చేసేవారు. కానీ, సమ్మర్‌లో 3 సార్లకంటే ఎక్కువగానే తలస్నానం చేయడం మంచిది. ఆయిల్ మసాజ్.. ఆయిల్ మసాజ్ అనేది జుట్టుకి ప్రాణం పోస్తుంది అని చెప్పొచ్చు. కాబట్టి, తలస్నానం చేసే ముందు ఎప్పుడు కూడా జుట్టుకి ఆయిల్ రాసి మసాజ్ చేయండి. దీని వల్ల డ్రై హెయిర్ సమస్య ఉండదు. జుట్టు మృదువుగా, ఆరోగ్యంగా పెరుగుతుంది. జుట్టుకి కండీషనింగ్ కూడా ముఖ్యమే. అందుకోసం నెలకోసారైనా జుట్టుకి హెన్నా అప్లై చేయండి. దీని వల్ల జుట్టుకి కండిషనింగ్ అంది బావుంటుంది. ఇందుకోసం ఆర్గానిక్ హెన్నాని ఎంచుకోండి.
















జుట్టుని కాపాడడంలో అలొవెరా ముందుంటుంది. కాబట్టి, అప్పడప్పుడు అలొవెరా జెల్‌ని జుట్టుకి అప్లై చేయండి. 20 నిమిషాల పాటు ఉండి తర్వాత తలస్నానం చేయండి. దీని వల్ల జుట్టు మాయిశ్చరైజ్డ్‌గా మారి ఒత్తుగా పెరుగుతుంది. జుట్టుకి అప్పుడప్పుడు పెరుగుతో ప్యాక్ వేయండి. ఇందుకోసం పుల్లటి పెరుగు, తాజా పెరుగు ఏదైనా మంచిదే. దీనిని తీసుకుని చక్కగా జుట్టుకి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలానే ఉంచి మసాజ్ చేసి మైల్డ్ షాంపూతో క్లీన్ చేయాలి. వారానికి ఓ సారి చేస్తే జుట్టు మృదువుగా మారుతుంది. మీరు తలస్నానం చేసేటప్పుడు షాంపూలో కొద్దిగా ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి షాంపూ చేయండి. దీని వల్ల మీ స్కాల్ప్ హెల్దీగా మారుతుంది. చుండ్రు దూరమవుతుంది. రెగ్యులర్‌గా చేస్తే రిజల్ట్ ఉంటుంది. అదే విధంగా, జుట్టుని కనీసం రెండు మూడు నెలలకి ఓ సారైన చివర్లు కాస్తా కత్తిరించండి. దీని వల్ల చిట్లిపోవడం సమస్య తగ్గుతుంది. కాబట్టి, రెగ్యులర్‌గా ఇలా చేయండి.

# ఈ ఫుడ్స్ తింటే గుండెలో రక్తం గడ్డకట్టకుండా..



కొన్ని ఆహారాలు తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. ముఖ్యంగా, కొన్ని ఫుడ్స్ రక్తం గడ్డకట్టడం, కొలెస్ట్రాల్ సమస్యని తగ్గించడం చేస్తాయి. వీటిని తీసుకుంటే పోషకాలు అంది గుండె ఆరోగ్యం మెరుగవ్వడమే కాకుండా కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. మరి అలాంటి ఫుడ్స్ ఏంటో తెలుసుకోండి.

ఉల్లిపాయలు, బచ్చలికూర, ఆకుకూర, పాలకూరలు తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. వీటిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్ కూడా సరిగ్గా ఉంటాయి. కాబట్టి, వీటిని తీసుకోవడం వల్ల కూడా చాలా మేలు జరుగుతుంది.

పప్పులు.. పప్పుల్లోనూ కరిగే ఫైబర్, ప్రోటీన్, ఫైటో కెమికల్స్ ఉంటాయి. కాబట్టి, శనగలు, చిక్కుళ్ళు, కాయధాన్యాలు మొదలైనవి తీసుకుంటే కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. అందుకోసం వీటిని సలాడ్, సూప్స్‌లా చేసి తీసుకోవచ్చు.







బెర్రీస్.. స్ట్రాబెర్రీస్, బ్లూ బెర్రీస్, రాస్‌బెర్రీస్, బ్లాక్ బెర్రీస్ వంటి బెర్రీస్‌లో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. కాబట్టి, వీటిని కూడా తీసుకోవచ్చు.

అవకాడో.. అవకాడలో మోనోశాచురేటెడ్ ఫ్యాట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మంచి కొలెస్ట్రాల్‌ని పెంచి చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. అవకాడోని ఆహారంలో చేర్చుకుంటే శరీరానికి కావాల్సిన మంచి కొవ్వు అందుతుంది.

నట్స్.. నట్స్ కూడా ఆరోగ్యానికి చాలా మంచివి. ఇందులో మరీ ముఖ్యంగా వాల్‌నట్స్, బాదం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిని తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కాబట్టి, రెగ్యులర్‌గా తినడం అలవాటు చేసుకోండి.











చేపలు.. గుడ్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉండే చేపలని తినడం చాలా మంచిది. మరీ ముఖ్యంగా ఇందులో సాల్మన్, ట్యూనా వంటి చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి గుండె ధమనుల్లో కొవ్వునిల్వలని తగ్గించడంలో సాయపడతాయి.

సిట్రస్ ఫ్రూట్స్... నారింజ, నిమ్మకాయలు వంటి సిట్రస్ ఫ్రూట్స్ తీసుకుంటే అందులోని ఫ్లేవనాయిల్స్ గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. మరీ ముఖ్యంగా ఇందులో విటమిన్ సి ఉంటుంది. దీంతో పాటు కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించడంలో సాయపడుతుంది.

హెల్ గ్రెయిన్స్.. హెూల్ గ్రెయిన్స్ అనేవి ఇప్పుడు కాదు.. పూర్వ కాలం నుంచి ఆరోగ్యాన్ని కాపాడుతున్నాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే అందులోని ఫైబర్ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగిస్తాయి. ఇందులో ముఖ్యంగా గోధుమ ఊక, బార్లీ వంటివి కూడా ఉన్నాయి.

ఓట్స్.. పోషకాలతో నిండి ఉన్న ఓట్స్‌ని మంచి బ్రేక్‌ఫాస్ట్ ఫుడ్ అని చెప్పొచ్చు. దీనిని రెగ్యులర్‌గా తీసుకుంటే ఇందులోని పోషకాలు శరీరానికి అన్ని విధాలుగా మేలు చేస్తాయి. మరీ ముఖ్యంగా రక్తంలోని కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. దీంతో పాటు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

# జిమ్ తర్వాత ఇంట్లో తయారు చేసిన ప్రోటీన్ షేక్..





ప్రోటీన్ పౌడర్ ఫిట్‌నెస్ గోల్స్‌కి బాగా హెల్ప్ చేస్తుంది. దీనిని బయట కొనుక్కునే బదులు ఇంట్లోనే ఈజీగా చేసుకోవచ్చు. అదెలానో తెలుసుకోండి. ప్రతి ఒక్కరికీ ప్రోటీన్ అనేది చాలా ముఖ్యం. మరీ ముఖ్యంగా, జిమ్ చేసేవారికి, బరువు తగ్గాలనుకునేవారు ప్రోటీన్ ఎంత తీసుకుంటే మంచిది. అందుకే, చాలా మంది జిమ్ చేశాక ప్రోటీన్ షేక్స్ తాగుతుంటారు. మరి అలాంటి ప్రోటీన్ షేక్‌లో కలిపే ప్రోటీన్ పౌడర్‌ని ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. అదెలా అంటే.. కావాల్సిన పదార్థాలు.. 60 గ్రాముల వేయించిన శనగలు(పుట్నాలు), 2 ఖర్జూరాలు, 1 అరటిపండు 1 గ్లాసు పాలు, కొద్దిగా బెల్లం.

తయారీ విధానం.. ముందుగా పుట్నాలని మిక్సీలో వేసి పొడి చేయాలి. ఇందులో ప్రోటీన్, కాల్షియం, ఐరన్ ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు ఓ గ్లాసు పాలు తీసుకుని అందులో ఖర్జూరం, పాలు, బెల్లం వేసి బాగా కలపాలి. అంతే ప్రోటీన్ షేక్ రెడీ అయినట్లే. దీనిని తాగడం వల్ల ఏమేం లాభాలు ఉన్నాయంటే.. 15 రోజులు తీసుకుంటే.. ఇలా తయారు చేసిన ప్రోటీన్ షేక్‌ని 15 రోజుల పాటు తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. దీని వల్ల శరీర బలహీనత తగ్గి శరీర ఎదుగుదలకి సరిపడా పోషకాలన్నీ అందుతాయని వారు తెలిపారు. డ్రింక్ తాగితే ప్రోటీన్, కాల్షియం మీ బాడీకి అందుతుంది. కేవలం 15 రోజుల్లోనే మీ బాడీలో మార్పు కనిపిస్తుంది. జిమ్ తర్వాత ఈ ప్రోటీన్ షేక్ తాగితే మంచి రిజల్ట్స్ ఉంటాయి. ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్స్ ప్రకారం.. ఇంట్లోనే తయారు చేసిన ఈ డ్రింక్ తీసుకోవడం వల్ల మోకాళ్ళ నొప్పులు, కాళ్ళు, కీళ్ళ నొప్పులు కూడా చాలా వరకూ తగ్గుతాయి. కాబట్టి, కచ్చితంగా దీనిని కనీసం 15 రోజులు తాగడం మంచిదని చెబుతున్నారు.

# ఇలా చేస్తే మీగడ ఎక్కువగా వస్తుంది..









కొన్నిసార్లు బయటి పనిని ఎంతైనా చేయగలం. కిచెన్ పని చేయడం కష్టంగా ఉంటుంది. అలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో చూద్దాం. ఇప్పుడున్న బిజీ లైఫ్‌లో ఏ పని అయినా త్వరగా అయిపోవాలి. అందుకోసం కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. కిచెన్‌లో పని చేసినప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే, చేసేపని మరింత ఈజీగా చేయొచ్చు. త్వరగా చేసేయొచ్చు. మరి అలాంటి కిచెన్ టిప్స్ ఏంటో తెలుసుకోండి..

మసాలా స్టోర్ చేసేటప్పుడు.. మసాలా పదార్థాలను మనం ఎక్కువగా తీసుకొచ్చి పెట్టుకుంటాం. వాటిని ఎక్కువ రోజులు తాజాగా, తేమ లేకుండా ఉండాలంటే అందులో కొద్దిగా ఉప్పు వేయండి. ఇందులోని సోడియం క్లోరైడ్ తేమని గ్రహిస్తుంది.

నిమ్మరసం ఎక్కువగా రావాలంటే.. నిమ్మరసం కొన్నిసార్లు గట్టిగా మారి ఎక్కువగా రసం రావు. అలాంటప్పుడు వాటిని 20 సెకన్ల పాటు మైక్రోవేవ్ చేయండి. దీని వల్ల రసం ఎక్కువగా వస్తుంది. మైక్రోవేవ్ లేకపోతే బాధపడాల్సిన అవసరం లేదు. గోరువెచ్చని నీటిలో కాసేపు నిమ్మకాయల్ని ఉంచండి. తర్వాత పిండితే రసం ఎక్కువగా వస్తుంది.

టమాటల్ని స్టోర్ చేయడం.. చాలా మంది టమాటల్ని ఫ్రిజ్‌లో స్టోర్ చేస్తారు. కానీ, దీని వల్ల టమాటలు గట్టిగా మారిపోతాయి. అలా కాకుండా బయటే స్టోర్ చేయండి. ఒకవేళ ఫ్రిజ్‌లో పెట్టినా వండడానికి ఓ గంట ముందైనా తీసి నీటిలో వేయండి.

పాలలో మీగడ.. ఇక పాల నుంచి మీగడ రావట్లేదని చాలా మంది అనుకుంటారు. అందుకోసం పాలని బాగా మరిగించి వీటిని కాసేపు ఫ్రిజ్‌లో పెట్టండి. తర్వాత మీగడ మొత్తం పైకి వచ్చేస్తుంది. 2 గంటల తర్వాత చూడండి. దాదాపు చక్కని లేయర్ ఫామ్ అవుతుంది.

# చెమటతో బాధపడుతున్నారా..

టీనేజర్స్, పెద్దవారు ఏ వయసులో ఉన్నవారైనా సరే ఎండాకాలంలో చెమట ఎక్కువ పడుతుంది. దీనిని దూరం చేసుకోవాలని చాలా మంది బాడీ స్ప్రే వాడతారు. కానీ, అలాంటివి వాడకుండానే సహజంగానే శరీర దుర్వాసనని దూరం చేసుకోవచ్చు. అదెలానో తెలుసుకోండి. రెండు స్పూన్ల పరిమాణంలో టీట్రీ ఆయిల్ తీసుకోండి. దీనికి అంతే పరిమాణంలో నీటిని కలపండి. దీనిని చెమట ఎక్కువగా భాగాల్లో అప్లై చేయండి. టీట్రీ ఆయిల్‌లోని సహజ క్రిమినాశక, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చెమట వాసనని దూరం చేస్తాయి. చర్మం లెవల్స్‌ని బ్యాలెన్స్ చేయడానికి కార్న్ స్టార్చ్, నిమ్మరసం హెల్ప్ చేస్తుంది. రెండు చెంచాల నిమ్మరసం, రెండు చెంచాల కార్న్ స్టార్చ్‌ని కలిపి పేస్టులా చేయండి. దీనిని అండర్‌ఆర్మ్స్‌కి అప్లై చేసి పదినిమిషాల పాటు అలానే ఉంచండి. తర్వాత క్లీన్ చేయండి. దీని వల్ల స్మెల్ తగ్గుతుంది. స్నానం చేసే నీటిలో తాజా టమాట రసాన్ని వేయండి. ఈ నీటితో స్నానం చేయండి. లేదా టబ్‌లో ఆ నీటిని పోసి 20 నిమిషాల పాటు అందులో కూర్చోండి. దీని వల్ల దుర్వాసనని కలిగించే బ్యాక్టీరియా తగ్గుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది.. నీటిని బాగా మరిగించి అందులో కొన్ని గ్రీన్ టీ లీవ్స్ వేయండి. 5 నిమిషాల అలానే ఉంచి దానిని చల్లారనివ్వండి. తర్వాత అందులో దూదిని ముంచి చెమట పట్టిన చోట అప్లై చేయండి.

అదే విధంగా, వంట సోడా కూడా చెమట వాసనని దూరం చేస్తుంది. ఇందుకోసం ఓ కప్పు నీటిలో రెండు టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా వేసి బాగా కలపాలి. దీనిని స్ప్రే బాటిల్‌లో వేసి రోజూ అండర్ ఆర్మ్స్ ప్రాంతంలో స్ప్రే చేయండి. ఆరిన తర్వాత బట్టలు వేసుకోండి.



ఆపిల్ సైడర్ వెనిగర్.. విపరీతంగా చెమటలు పడుతుంటే టీ స్పూన్ పరిమాణంలో ఆపిల్ సైడర్ వెనిగర్ తీసుకుని అందులో అంతే పరిమాణంలో నీటిని కలపండి. ఇందులో కాటన్‌బాల్‌ని డిప్ చేయండి. దీనిని బాడీకి అప్లై చేస్తే బ్యాలెన్స్ అయి బ్యాక్టీరియా దూరమై చెడు వాసన రాదు.

# ప్రైవేటుకు ఎయిర్‌పోర్టులు?..

**వచ్చే ఏడాది మార్చినాటికి అమ్మేయనున్న కేంద్రం!**



విమానాశ్రయాల ప్రైవేటీకరణను మోదీ సర్కారు మళ్లీ మొదలుపెట్టింది. ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని పొందాలన్న లక్ష్యం పెట్టుకున్న కేంద్రం.. ఏకంగా వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలోని 13 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

విమానాశ్రయాల ప్రైవేటీకరణను మోదీ సర్కారు మళ్లీ మొదలుపెట్టింది. ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని పొందాలన్న లక్ష్యం పెట్టుకున్న కేంద్రం.. ఏకంగా వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలోని 13 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది. ఇప్పటికే పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని ఇంటర్-మినిస్టీరియల్ కన్సల్టేషన్‌లో ప్రస్తావనకు తీసుకొచ్చినట్టు కూడా చెప్తున్నారు.

జాతీయ నగదీకరణ ప్రణాళిక కింద 2022 నుంచి 2025 వరకు మొత్తం దేశవ్యాప్తంగా 25 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని కేంద్రం నిర్ణయించుకున్నది. వీటిలో భువనేశ్వర్, వారణాసి, అమృత్‌సర్, తిరుచ్చి, ఇండోర్, రాయ్‌పూర్, కాలికట్, కోయంబత్తూర్, నాగ్‌పూర్, పాట్నా, మధురై, సూరత్, జోధ్‌పూర్, రాంచీ, చెన్నై, విజయవాడ, రాజమండ్రి, వడోదర, భోపాల్, తిరుపతి, హుబ్లీ, ఇంపాల్, అగర్తల, డెహ్రాడూన్, ఉదయ్‌పూర్ ఉన్నాయి. ఈ క్రమంలోనే ముందుగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బోర్డు (ఏఏఐ) 13 ఎయిర్‌పోర్టులను గుర్తించింది. దీంతో వీటి ప్రైవేటీకరణకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కేబినెట్ అనుమతికి సిద్ధమైంది. అయితే మధ్యప్రదేశ్ ప్రభుత్వం.. రాయ్‌పూర్, ఇండోర్ విమానాశ్రయాల ప్రైవేటీకరణకు అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో సదరు జాబితా 11 ఎయిర్‌పోర్టులకు తగ్గింది. ఈలోగా గత ఏడాది లోక్‌సభ ఎన్నికలు రావడంతో ప్రైవేటీకరణకు బ్రేక్ పడింది. కానీ మూడోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే కొలువుదీరడంతో ఇప్పుడిక మళ్లీ విమానాశ్రయాల ప్రైవేటీకరణపై సర్కారు పెద్దలు

ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని పొందాలన్న లక్ష్యం పెట్టుకున్న కేంద్రం.. ఏకంగా వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలోని 13 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

దృష్టి సారించారు.

ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణపై రాష్ట్రాల నుంచి గట్టిగానే విమర్శలు వస్తున్నాయి. లాభాల్లో ఉన్న విమానాశ్రయాలు ఈ దెబ్బతో నష్టాల్లోకి జారుకుంటాయని, ప్రైవేట్ రంగంలో కొన్ని బడా కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యంలోకి దేశీయ విమానయాన పరిశ్రమ వెళ్లిపోతుందన్న వాదనలూ వినిపిస్తున్నాయి. ప్యాసింజర్లపై అనవసరపు చార్జీలు వచ్చిపడతాయని, పారదర్శకత లోపిస్తుందని అంటున్నారు. ముఖ్యంగా అదానీ గ్రూప్ కోసమే ఈ ప్రైవేటీకరణ తంతు అన్న ఆరోపణలూ వస్తున్నాయి. ఇక ఇప్పటికే వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఈ నెల 1న పార్లమెంట్‌లో ప్రకటించిన బడ్జెట్‌లో.. రాబోయే ఐదేండ్లలో ప్రభుత్వ ఆస్తులను అమ్మి రూ.10 లక్షల కోట్లను ఖజానాకు తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణ తిరిగి పట్టాలెక్కుతున్నది. ఇదిలావుంటే ప్రైవేటీకరణ ప్రక్రియలో భాగంగా తొలిసారి 6 పెద్ద ఎయిర్‌పోర్టులతో 7 చిన్న ఎయిర్‌పోర్టులను కలిపేయాలని భావిస్తున్నారు. వారణాసితో ఖుషీనగర్-గయా, అమృత్‌సర్‌తో కంగ్రా, భువనేశ్వర్‌తో తిరుపతి, రాయ్‌పూర్‌తో ఔరంగాబాద్, ఇండోర్‌తో జబల్‌పూర్, తిరుచిరాపల్లితో హుబ్లీ క్లబ్ చేయాలని చూస్తున్నారు.

# ఈ వృద్ధితో ఉద్యోగాలు పుట్టవ్



ఇటీవలికాలంలో బలహీనపడ్డ భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ఇప్పటికే అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు ఆర్బీఐ, ఇంకోవైపు ఆయా రేటింగ్ ఏజెన్సీలు కూడా ఇదే అంచనాల్ని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

ఇటీవలికాలంలో బలహీనపడ్డ భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ఇప్పటికే అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు ఆర్బీఐ, ఇంకోవైపు ఆయా రేటింగ్ ఏజెన్సీలు కూడా ఇదే అంచనాల్ని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈసారి జీడీపీ వృద్ధిరేటు అంచనాలను కూడా పెంచుతున్నాయి. అయితే ఈ అంచనాలు ఏమంత గొప్పగా లేవని రాజన్ పెదవి విరిచారు. ప్రస్తుతం చికాగో యూనివర్సిటీ బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాజన్.. తాజాగా ఓ బ్లూంబర్గ్ టెలివిజన్ ప్రతినిధికి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగానే మాట్లాడుతూ.. దేశ జీడీపీ గాడినపడుతున్నదని ఆనందించాల్సిన అవసరం లేదని, ఇప్పుడున్న వృద్ధి అంచనాలు.. కొత్తగా జాబ్ మార్కెట్‌లోకి రాబోయే వాళ్లకు సరిపడా ఉద్యోగాలను సృష్టించలేవని తేల్చిచెప్పారు.

ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో దేశ జీడీపీ వృద్ధిరేటు 6 శాతానికిపైగానే ఉంటుందన్న అంచనాలు విస్తృతంగా వస్తున్న సంగతి విదితమే. బ్లూంబర్గ్ సర్వేలో ఆర్థికవేత్తలు సైతం ఇదే చెప్పారు. జూలై-సెప్టెంబర్‌తో పోల్చితే (నాడు ఏడు త్రైమాసికాల కనిష్ఠ స్థాయిని తాకుతూ 5.4 శాతంగా నమోదైంది) ఇది ఎక్కువే. అయినప్పటికీ భారత్ ఇంకా మెరుగైన వృద్ధిరేటును సాధించవచ్చని రాజన్ అభిప్రాయపడ్డారు. ఇంకో 2 శాతం పెరిగి 8 శాతం స్థాయిని అందుకోవాలని, అప్పుడే ఏటా మార్కెట్‌లోకి వస్తున్న నిరుద్యోగ యువతకు తగ్గ ఉద్యోగావకాశాలను సృష్టించగలమని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన భారత్‌కు ఇప్పుడున్న స్థాయి వృద్ధి సరికాదన్నారు. కాగా, ఈ శుక్రవారం అక్టోబర్-డిసెంబర్‌కుగాను దేశ జీడీపీ గణాంకాలు అధికారికంగా విడుదల కానున్నాయి.

మందగించిన దేశ జీడీపీ వృద్ధిరేటును పరుగులు పెట్టించేందుకు దాదాపు ఐదేండ్ల తర్వాత ఆర్బీఐ ఇటీవలి ద్రవ్యసమీక్షలో కీలక వడ్డీరేటును పావు శాతం కోత పెట్టినది తెలిసిందే. ఈ నెలారంభంలో కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా రెపో రేటును 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తెచ్చారు. దీంతో ఆయా బ్యాంకులూ తమ రుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి. అయితే ఎకానమీని బలపర్చేందుకు ఈ నిర్ణయం ఒక్కటే చాలదని రాజన్ వ్యాఖ్యానించారు. యువతలో నైపుణ్యాభివృద్ధికి దోహదం చేసే చర్యలు కూడా తీసుకోవాల్సి ఉందన్నారు. ఉద్యోగావకాశాలు ఎంతగా పెరిగితే ఆర్థిక వ్యవస్థ కార్యకలాపాలు అంత గట్టిగా సాగుతున్నట్టవుతుందన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తమ దేశంలోకి దిగుమతయ్యే వస్తు,సేవలపై అధిక సుంకాలను ప్రకటిస్తున్నది చూస్తూనే ఉన్నాం. ఈ కారణంగానే దేశీయ స్టాక్ మార్కెట్లు సైతం తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. అయితే ఈ సుంకాలపై రాజన్ స్పందిస్తూ.. అమెరికాతో సత్సంబంధాలు లాభదాయకమని, ఆ దేశం నుంచి చమురు, రక్షణపరమైన కొనుగోళ్లను పెంచడం మంచిదని అభిప్రాయపడ్డారు. అలాగే చాలా వస్తూత్పత్తులపై భారత్ సుంకాలను తగ్గించే వీలుందన్నారు. నిజానికి దీనివల్ల దేశ వృద్ధిరేటు ప్రగతికి వచ్చే నష్టమేమీ లేదన్న ఆయన.. పైగా పరిశ్రమలో పోటీ వాతావరణం నెలకొంటుందని, అది మంచిదేనని వ్యాఖ్యానించారు. ఇక ఆర్బీఐ గవర్నర్‌గా 2013 నుంచి 2016 వరకు రాజన్ పనిచేశారు.



# ఎట్టకేలకు లాభాల్లోకి సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు లాభాల్లోకి మళ్లాయి. వరుసగా ఐదు రోజులుగా పతనమైన సూచీలకు ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ షేర్ల నుంచి లభించిన మద్దతుతో తిరిగి కోలుకున్నాయి. ఇంట్రాడేలో 300 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 147.71 పాయింట్ల లాభంతో 74,602 వద్ద నిలిచింది. దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు లాభాల్లోకి మళ్లాయి. వరుసగా ఐదు రోజులుగా పతనమైన సూచీలకు ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ షేర్ల నుంచి లభించిన మద్దతుతో తిరిగి కోలుకున్నాయి. ఇంట్రాడేలో 300 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 147.71 పాయింట్ల లాభంతో 74,602 వద్ద నిలిచింది. మరో సూచీ నిఫ్టీ మాత్రం వరుసగా ఆరోరోజూ నష్టపోయింది. 5.80 పాయింట్లు కోల్పోయి 22,547.55 వద్దకు జారుకున్నది. ఫార్మా, మెటల్, ఐటీ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడంతో సూచీ తగ్గుముఖం పట్టింది. మార్కెట్లో మహీంద్రా అండ్ మహీంద్రా 2.61 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. జొమాటో, నెస్లె, బజాజ్ ఫిన్‌సర్వ్, మారు తి, టైటాన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, సన్ ఫార్మా, పవర్ గ్రిడ్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా మోటర్స్ షేర్లు నష్టపో యాయి. గత ఐదు సెషన్లలో సెన్సెక్స్ 1,542.45 పాయింట్లు లేదా 2 శాతం నష్టపోయిన విషయం తెలిసిందే.

# తులం ధర ఎంతకు చేరిందంటే..?

రూపాయి పతనం నేపథ్యంలో వరుసగా రెండోరోజూ బంగారం ధర పెరిగింది. పసిడి ధర రూ.250 పెరగడంతో తులం ధర రూ.89,350కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రూ.250 పెరిగి పది గ్రాములకు రూ.88,950కి చేరుకుంది. ఇక వెండి ధరలు మాత్రం రూ.500 తగ్గి కిలోకు రూ.99,500 పలుకుతున్నది. రూపాయి పతనం నేపథ్యంలో వరుసగా రెండోరోజూ బంగారం ధర పెరిగింది. పసిడి ధర రూ.250 పెరగడంతో తులం ధర రూ.89,350కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రూ.250 పెరిగి పది గ్రాములకు రూ.88,950కి చేరుకుంది. ఇక వెండి ధరలు మాత్రం రూ.500 తగ్గి కిలోకు రూ.99,500 పలుకుతున్నది. డాలర్ ఇండెక్స్ పెరుగుల కారణంగా వెండి ధర తగ్గిందని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ కమోడిటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి పేర్కొన్నారు. ట్రంపు సుంకాల భయాలు, ఒత్తిడి కారణంగా ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు సైతం ఇబ్బందులుపడుతున్నాయి. అయితే, యూఎస్ ట్రెజరీ దిగుబడిలో తిరోగమనం వెండి ధరలు పెరుగుదల తక్కువగానే ఉండవచ్చని అంచనా. వాణిజ్య సుంకాలపై అనిశ్చితి మధ్య.. యూఎస్ డాలర్‌తో పోలిస్తే మంగళవారం రూపాయి 51 పైసలు తగ్గి రూ.87.23 వద్ద ముగిసింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (%వీజశ%)లో ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో ఏప్రిల్ డెలివరీకి సంబంధించిన బంగారం కాంట్రాక్ట్ ధర 10 గ్రాములకు రూ.275 పెరిగి రూ.86,459కి చేరుకుంది. అదే సమయంలో కామెక్స్ బంగారం 2,930 నుంచి 2,955 మధ్య ట్రేడయ్యింది. మరోవైపు మార్చి డెలివరీకి సంబంధించిన వెండి ఫ్యూచర్స్ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో కిలోకు రూ.241 పెరిగి రూ.95,330కి చేరుకుంది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ కమోడిటీ అనలిస్ట్ సౌమిల్ గాంధీ మాట్లాడుతూ.. మంగళవారం విడుదల కానున్న సీబీ కన్స్యూమర్ కాన్ఫిడెన్స్ ఇండెక్స్, రిచ్‌మండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇండెక్స్‌తో సహా స్థూల డేటా.. బులియన్ ధరలకు దిశానిర్దేశం చేసే యూఎస్ ఫెడరల్ రిజర్వ్‌లోని కొంతమంది సభ్యుల ప్రసంగాల కోసం వ్యాపారులు ఎదురు చూస్తున్నారన్నారు. దేశంలోని వివిధ నగరాల్లోని ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో 22 క్యారెట్స్ గోల్డ్ రూ.80,750 ఉండగా.. 24 క్యారెట్స్ పసిడి ధర రూ.88,090 ధర పలుకుతున్నది. ముంబయిలో 22 క్యారెట్స్ బంగారం రూ.80,750 ఉండగా.. 24 క్యారెట్ల పుత్తడి రూ.88,090 ధర ఉన్నది.

# కుప్పకూలిన ఆర్మీ విమానం.. 46 మంది సైనికులు దుర్మరణం

సైనికులతో వెళ్తున్న విమానం కుప్పకూలిపోయింది. ఎయిర్‌బేస్ నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఆ విమానం.. జనావాసాల మధ్య కూలింది. ఈ ఘటనలో 46 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఇంకా స్థానికులు కూడా చనిపోయినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. అయితే గాల్లోకి ఎగిరిన ఆర్మీ విమానం.. ఎందుకు కూలిపోయింది అనేది ఇంకా అంతుచిక్కడం లేదు. సూడాన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్మీ విమానం కూలిపోయింది. వైమానిక స్థావరం నుంచి బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కాసేపటికే కూలిపోవడం గమనార్హం. ఇక ఈ ఘోర విమాన ప్రమాదంలో ఆ విమానంలో ప్రయాణిస్తున్న 46 మంది జవాన్లు మృతి చెందారు. అంతేకాకుండా ఆ విమానం ఇళ్ల మధ్యలో కుప్పకూలిపోవడంతో స్థానిక ప్రజలు కూడా ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 10 మందికిపైగా గాయాలపాలైనట్లు సూడాన్ అధికారులు వెల్లడించారు. సహాయక చర్యలు కొనసాగుతుండగా.. మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్నట్లు తెలిపారు.



మంగళవారం సూడాన్‌లోని వాడి సయిద్నా వైమానిక స్థావరం నుంచి ఓ ఆర్మీ విమానం టేకాఫ్ అయింది. అయితే కొద్దిసేపటి తర్వాత ఆ విమానం రాడార్ నుంచి సిగ్నల్స్ కట్ అయిపోయాయి. ఈ క్రమంలోనే ప్రజలు నివసించే ప్రాంతాల్లో కూలిపోయింది. ఈ ఘటనలో విమానంలో వెళు తున్న 46 మంది సైనికులు ప్రాణాలు విడిచారు. అంతేకాకుండా విమానం కూలిపోవడంతో అక్కడ ఉన్న స్థానికులు కూడా కొందరు మరణించారు. ఇక ఈ ఘటనలో 10 మందికి పైగా గాయపడినట్లు సూడాన్ అధికారులు బుధవారం వెల్లడించారు. అయితే ఈ ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు అధికారులు వివరించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీస్తున్నట్లు తెలిపారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ సైనిక విమానం ఎలా కూలిపోయింది.. అసలు ఈ ప్రమాదానికి గల కారణాలు ఏంటి అనేది మాత్రం ఇంకా తెలియరాలేదు. మరోవైపు.. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

ఇక సూడాన్‌లో గత కొంత కాలంగా అంతర్యుద్ధం కొనసాగుతోంది. సూడాన్‌పై పట్టు సాధించడం కోసం సూడాన్ సైన్యం, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ మధ్య జరుగుతున్న అంతర్యుద్ధం ఇటీవలి కాలంలో మరింత తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలోనే న్యాలా ప్రాంతంలో ఇటీవల ఒక సైనిక విమానాన్ని కూల్చివేసినట్లు డార్ఫర్ పశ్చిమ ప్రాంతాన్ని పాలిస్తున్న ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్-ఆర్ఎస్ఎఫ్ ప్రకటించింది. అయితే ప్రస్తుతం జరిగిన విమాన ప్రమాదానికి.. సూడాన్ అంతర్యుద్ధానికి ఏదైనా సంబంధం ఉందా అని సూడాన్ అధికారులు విచారణ జరుపుతున్నారు. గతంలో లాగే ఈ సైనిక విమానాన్ని కూడా ఆర్ఎస్ఎఫ్ కూల్చివేసిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రభుత్వ చాట్ టూల్‌లో గలీజు పనులు.. 100 మందికిపై నిఘా అధికారులపై వేటు!

కీలక ప్రభుత్వ సమాచార మార్పిడి కోసం నిర్దేశించిన టూల్‌ను కొందరు నిఘా అధికారులు అశ్లీల మేసేజ్‌లు చాటింగ్ కోసం వేదికగా మార్చుకున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఓ సామాజిక హక్కుల కార్యకర్త ఈ భాగోతాన్ని బయటపెట్టారు. దీంతో ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారు. వెంటనే అటువంటి అధికారులు గుర్తించాలని ఆదేశాలు జారీచేసిన ఎన్ఎస్ఏ డైరెక్టర్.. చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం అగ్రరాజ్యం అమెరికాలో సంచలనంగా మారిన ఈ వ్యవహారంపై దర్యాప్తునకు ఆదేశించారు.

అతి ముఖ్యమైన సమాచార మార్పిడి కోసం నిర్దేశించిన చాట్ టూల్‌ను అసభ్యకరమైన మెసేజ్‌లు పంపుకునే వేదికగా మార్చుకున్నారనే ఆరోపణలపై 100 మందికిపై ఇంటెలిజెన్స్ అదికారులపై వేటు వేసేందుకు అమెరికా నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ సిద్ధమయ్యారు. అతి సున్నితమైన అంశాలను చర్చించేందుకు వినియోగించే ప్రభుత్వ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన చాట్ టూల్‌లో కొందరు అధికారులు అసభ్యకరమైన సందేశాలను పంపుకుంటున్నట్టు అధికారులు ఇటీవల గుర్తించారు. ఇటువంటి అధికారులపై చర్యలు తీసుకుంటున్నట్లు ఫ్యాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తులసీ గబ్బార్డ్ వెల్లడించారు.

'చాట్‌టూల్‌లో అభ్యంతరకరమైన మేసేజ్‌లు పంపిన 15 ఏజెన్సీలకు చెందిన 100 మందికి పైగా అధికారులపై చర్యలు తీసుకుంటున్నాం.. వారి భద్రతా క్లియరెన్స్‌ను సైతం తొలగించాలని ఆదేశించాం.. ఇది భద్రతా విభాగం నమ్మకాన్ని, వృత్తిపరమైన నియమాలను ఉల్లంఘించడమే.. ట్రంప్ యంత్రాంగంలో ఇది ఆరంభం మాత్రమే.. క్షేత్రస్థాయిలో అవినీతిని నిర్మూలించి వ్యవస్థను శుభ్రం చేస్తాం.. తిరిగి నమ్మకాన్ని తీసుకొస్తాం' అని ఆమె వ్యాఖ్యానించారు. ఈ అసభ్యకరమైన చాటింగ్‌లో పాల్గొన్న అధికారులను శుక్రవారంలోగా గుర్తించాలని తులసీ గబ్బార్డ్ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని ఎన్ఎస్ఏ కార్యాలయ ప్రతినిధి ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు చేశారు. అటు, ప్రభుత్వ చాట్ టూల్‌ను కొందరు అధికారులు దుర్వినియోగం చేయడాన్ని సహించేది లేదని ఎన్ఎస్ఏ స్పష్టం చేసింది. వారిని విధుల నుంచి తొలగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్ఎస్ఏ, డీఎన్ఐలు ఎక్స్‌లో పేర్కొన్నాయి. కాగా, చాట్ టూల్‌లో అసభ్యకరమైన మేసేజ్‌లు పంపుతున్న విషయాన్ని తొలుత హక్కుల కార్యకర్త క్రిస్టోఫర్ రూఫో గుర్తించారు. ట్రాన్స్ జెండర్‌లకు చెందిన మెసేజ్‌లు ప్రభుత్వ చాట్‌టూల్ ఇంటర్‌లింక్‌లో కనిపించినట్లు 'సిటీ జర్నల్'లో రూఫో పేర్కొన్నారు. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో తులసీ గబ్బార్డ్ స్పందంచారు.

మరోవైపు, బైడెన్ హయాంలో సీఏఐ, ఎన్ఎస్ఏలోని వైవిధ్య కార్యక్రమాల్లో పనిచేసిన ఉద్యోగులను తొలగిస్తూ జారీచేసిన ఉత్తర్వులను ఫెడరల్ జడ్జ్ తాత్కాలికంగా నిలిపివేశారు. దీనిపై గురువారం తీర్పు వెలువడే అవకాశం ఉంది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ పలువురు ఉద్యోగుల ను వేర్వేరు కోర్టుల్లో వ్యాజ్యాలు దాఖలు చేశారు.

ట్రంప్ యంత్రాంగంలో ఇది ఆరంభం మాత్రమే.. క్షేత్రస్థాయిలో అవినీతిని నిర్మూలించి వ్యవస్థను శుభ్రం చేస్తాం.. తిరిగి నమ్మకాన్ని తీసుకొస్తాం' అని ఆమె వ్యాఖ్యానించారు. ఈ అసభ్యకరమైన చాటింగ్‌లో పాల్గొన్న అధికారులను శుక్రవారంలోగా గుర్తించాలని తులసీ గబ్బార్డ్ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని ఎన్ఎస్ఏ కార్యాలయ ప్రతినిధి ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు చేశారు. అటు, ప్రభుత్వ చాట్ టూల్‌ను కొందరు అధికారులు దుర్వినియోగం చేయడాన్ని సహించేది లేదని ఎన్ఎస్ఏ స్పష్టం చేసింది.

# నిర్భయ తరహా ఘటన.. బస్సులో మహిళపై అత్యాచారం..

ఆర్టీసీ బస్సులోనే మహిళపై అత్యాచారానికి ఓ దుండగుడు తెగబడ్డాడు. అది కూడా పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఈ దారుణం చోటు చేసుకోవడం గమనార్హం. ఢిల్లీలో నిర్భయ తరహాలోనే బస్సులో మహిళపై అత్యాచారం చేసిన ఘటన.. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం.. నిందితుడికి ఉరిశిక్షే సరైందని పేర్కొన్నారు. నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని సీఎం తెలిపారు. ఇక ఈ ఘటనతో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.

మహారాష్ట్రలోని పూణే నగరంలో ఘోరం చోటు చేసుకుంది. పోలీస్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరంలోనే ఆగి ఉన్న ఆర్టీసీ బస్సులో ఓ మహిళపై అత్యాచారం జరిగింది. ఈ ఘటన మహారాష్ట్రలో సంచలనంగా మారింది. రద్దీగా ఉండే బస్టాండ్ పక్కనే ఈ దారుణం చోటు చేసుకోవడంతో ప్రభుత్వం తీరుపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. మహారాష్ట్రలో శాంతి భద్రతలు క్షీణించాయంటూ మండిపడుతున్నాయి. దీంతో ఈ అత్యాచార ఘటన కాస్తా రాజకీయ రంగు పులుముకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించారు. త్వరలోనే ఆ నిందితుడిని పట్టుకుంటామని మహారాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది.

పూణేలోని నిత్యం రద్దీగా ఉండే స్వర్‌గేట్ బస్టాండ్‌లో ఈ ఘటన జరిగింది. సతారా జిల్లాలోని ఫల్తానా ప్రాంతానికి చెందిన ఓ మహిళ.. పూణేలోని ఇళ్లలో పని చేసుకుని జీవనం సాగిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం తెల్లవారుజామున ఆమె స్థానికంగా ఉన్న పోలీస్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరంలో ఉన్న స్వర్‌గేట్ బస్టాండ్‌లో బస్సు కోసం వేచిచూస్తోంది. ఈ క్రమంలోనే ఆమెను గమనించిన ఓ వ్యక్తి.. అక్కడికి వచ్చి.. బస్సు ముందు ఉందంటూ తీసుకెళ్లాడు. అక్కడ అంతా చీకటిగా ఉండగా.. బస్సులో ప్రయాణికులు నిద్రపోతున్నారని.. అందుకే లైట్లు ఆన్ చేయలేదని మహిళను నమ్మించాడు. దీంతో అది నమ్మిన ఆ మహిళ బస్సు ఎక్కగానే.. వెంటనే లోపలికి చేరుకున్న ఆ వ్యక్తి డోర్ వేసి.. ఆ మహిళపై అత్యాచారానికి ఒడిగట్టాడు.

ఆ దారుణం తర్వాత.. బయటికి వచ్చి మరో బస్సు ఎక్కిన ఆ మహిళ.. తనపై జరిగిన అత్యాచార ఘటన గురించి తన స్నేహితురాలికి చెప్పింది. దీంతో ఆ విషయం కాస్తా వెలుగులోకి వచ్చింది. అనంతరం బాధితురాలు పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు అక్కడ ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. వాటి ఆధారంగా నిందితుడు 36 ఏళ్ల దత్తాత్రేయ రాందాస్‌గా గుర్తించారు. గతంలో దత్తాత్రేయ రాందాస్ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. దీంతో అతడిని పట్టుకునేందుకు 8 స్పెషల్ టీమ్స్‌ను ఏర్పాటు చేశారు.



ఇక ఈ ఘటనపై మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ స్పందించారు. ఒక ఆడబిడ్డకు ఇలా జరగడం దురదృష్టకరమని.. పేర్కొన్నారు. నేరస్థుడికి ఉరి శిక్ష వేయడమే సరైందని పేర్కొన్నారు. ఆ వ్యవహారాన్ని స్వయంగా పరిశీలించి దర్యాప్తు చేయాలని.. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని పూణే పోలీస్ కమిషనర్‌కు అజిత్ పవార్ ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు.. ఈ ఘటనపై స్పందించిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ దీన్ని తీవ్రంగా పరిగణించి పోలీసులను ఆదేశించారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని ట్వీట్ చేశారు. ఇక ఈ ఘటనపై మహారాష్ట్రలోని ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. పూణేలో శాంతి భద్రతలు క్షీణించాయని.. రోజురోజుకూ నేరాలు పెరిగిపోతున్నాయని మండిపడ్డాయి. మహారాష్ట్ర ప్రజలకు రక్షణ కల్పించడంలో దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వం విఫలమైందంటూ ఆరోపించాయి. ప్రమాదం జరిగిన బస్టాప్ వద్ద శివసేన (యూబీటీ) నేతలు నిరసనలు వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ సమీపంలోనే ఇలాంటి దారుణం జరిగిందని.. చట్టం పట్ల కొందరికి భయం లేకుండా పోయిందని పేర్కొన్నాయి. మహిళకు అన్యాయం జరుగుతుంటే పట్టించుకోలేదని.. పూణేలో నేరాలను అరికట్టడంలో హెూంశాఖ విఫలమైందని ఎన్సీపీ (ఎస్పీ) ఆరోపించింది.



# ఆ విషయంలో మాత్రం నెం.1

'హిట్: ది థర్డ్ కేస్' టీజర్ యూట్యూబ్‌లో విడుదలైన 24 గంటల్లోనే 16 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. మీడియం రేంజ్ హీరోలలో ఇదే హయ్యెస్ట్ అని నాని ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' మూవీ తెలుగు టీజర్ రిలీజైన 13 రోజుల్లో 15 మిలియన్ల వ్యూస్ తెచ్చుకుంటే, 'హిట్ 3' సినిమా కేవలం ఒక్క రోజులోనే ఆ రికార్డును బీట్ చేసిందని అంటున్నారు. అయితే లైక్స్ విషయంలో మాత్రం నాని చిత్రం అఖిల్ అక్కినేని 'ఏజెంట్' టీజర్ రికార్డును బ్రేక్ చేయలేకపోయింది. దీంతో అయ్యగారే నెం.1 అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.



ఇప్పటికైతే 'హిట్ 3' మూవీ టీజర్ 22 మిలియన్లకు పైగా వ్యూస్, 455K లైక్స్ తో యూట్యూబ్ ట్రెండింగ్ లిస్టులో టాప్ లో ఉంది. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా ఈ చిత్రం రూపొందుతోంది. ఫస్ట్ పార్ట్ లో విశ్వక్ సేన్, 'హిట్ 2'లో అడివి శేష్ హీరోలుగా నటించారు. ఇప్పుడు థర్డ్ పార్ట్ లో నాని పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా థర్డ్ కేసుని డీల్ చేయబోతున్నాడు. ఆయన పాత్ర ఎలా ఉంటుందనేది టీజర్ లో శాంపిల్ గా చూపించారు. తొలి రెండు సినిమాల్లో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ కు ప్రాధాన్యత ఇస్తే, ఈ కేసులో మాత్రం హీరో క్యారెక్టరైజేషన్ ను ఎలివేట్ చేసినట్లు కనిపిస్తోంది. 'హిట్ 3' మూవీ టీజర్ లో 'యానిమల్' 'కిల్' 'మార్కో' సినిమాల రేంజ్ లో వైలెంట్ సీన్స్ కూడా పెట్టారు. ఒకరకంగా నాని నుంచి అసలు ఇలాంటి సన్నివేశాలను ఎవరూ ఊహించలేదు. అందుకే అతన్ని ఆదరించే ఫ్యామిలీ ఆడియన్స్ ఇలాంటి హింస, రక్తపాతాన్ని ఎలా తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. ఇందులో నాని సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమా, యునానిమ స్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సమ్మర్ కానుకగా మే 1, 2025న విడుదల చేస్తామని మేకర్స్.

## రజినీకాంత్‌కి కథ చెప్పిన శ్రీకాంత్ అడ్డాల..





'కొత్త బంగారులోకం' చిత్రంతో డైరెక్టర్‌గా అవతారమెత్తారు శ్రీకాంత్ అడ్డాల. ఈ సినిమా సూపర్ హిట్ అయిన తర్వాత కూడా వెంటనే ఏ చిత్రం చేయలేదు శ్రీకాంత్. నాలుగేళ్లు గ్యాప్ తీసుకొని ఏకంగా మహేష్ బాబు-వెంకటేష్ లాంటి స్టార్ హీరోలతో 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' అనే క్లాసిక్ చిత్రాన్ని తీశారు. అసలు మహేష్ బాబుతో ఇలాంటి సినిమా ట్రై చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే బాక్సాఫీస్ దగ్గర కూడా ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయింది. దాదాపు దశాబ్ద కాలం దాటిపోయినా ఇప్పటికీ టీవీలో, యూట్యూబ్‌లో ఈ చిత్రం చూస్తూనే ఉన్నారు ఆడియన్స్.

మరోవైపు ఈ సినిమాని మార్చి 7న రీరిలీజ్ కూడా చేస్తున్నారు. మరోసారి ఈ క్లాసిక్‌ని థియేటర్లో చూసేందుకు ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇలాంటి వేళ ఈ సినిమాకి సంబంధించిన ఓ విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఓ కీలకపాత్ర కోసం సూపర్ స్టార్ రజినీకాంత్‌కి కథ నెరేట్ చేశారట శ్రీకాంత్ అడ్డాల. ఇది ఓ పాత ఇంటర్వ్యూ.. ఇందులో మీ జీవితంలో ఆడియన్స్‌కి తెలియని ఓ సీక్రెట్ గురించి చెప్పండి అంటూ యాంకర్ అడిగింది. దీంతో మైండ్ బ్లోయింగ్ విషయం చెప్పారు శ్రీకాంత్ అడ్డాల. "నేను సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు కథని రజినీకాంత్ గారికి చెప్పాను. అందులో మహేష్ బాబు-వెంకటేష్ తండ్రి పాత్ర కోసం రజినీ సార్ దగ్గరికి వెళ్లాను. ఈ విషయం బయట ఎవరికీ తెలీదు. వీళ్లిద్దరికీ తండ్రిగా రజినీ గారు ఉంటే బావుంటుందని అనిపించింది. రాఘవేంద్ర కళ్యాణ మండపం అని చెన్నైలో ఉంటుంది. అందులోనూ ఇలాంటి మంచి పాత్ర చేయాలని ఉంది అన్నారు.ఇక అన్నింటికంటే షాకింగ్ ఏంటంటే నేను కథ చెప్పడానికి వెళ్లి కూర్చుంటే ఆయనే వచ్చారు. కానీ నేను ఆయనని గుర్తుపట్టలేదు. ఆయన మామూలుగా ఉన్నారు. మంచినీళ్లు కావాలా అన్నారు. నేను ఎవరో అనుకొని ఫర్లేదండి అన్నాను. ఒక మనిషిని చూసి నవ్వుతూ ముందు కెళ్లిపోయే క్యారెక్టర్ కదా.. ఒక రిక్షావోడి నుంచి కోటీశ్వరుడి వరకూ అందరూ ఆ పాత్రకి కనెక్ట్ అయిపోవాలి.పైగా నేను ఎలాగో పెద్ద హీరోలతో సాదాసీదాగా సినిమా చేస్తున్నాను.. సో తండ్రి పాత్రకి రజినీ గారిని ఎందుకు పెట్టకూడదు అనిపించి దిల్ రాజు గారిని అడిగాను. శంకర్ గారి ద్వారా ఆయన ఏదో రికమెండ్ చేయించారు.. కేవలం ఆరోగ్యం సహకరించకపోవడం వల్లే నేను చేయలేకపోతు న్నాను.. ఏమనుకోకండి అని రజినీ కాంత్ అన్నారు." అంటూ శ్రీకాంత్ అడ్డాల అన్నారు.

## ప్రభాస్ పేరుతో ఊరు..

'బాహుబలి' సినిమాల తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పాపులారిటీ వరల్డ్ వైడ్‌గా పాకింది. మేడమ్ టుస్సాడ్స్, లండన్ మ్యూజియంలలో మైనపు ప్రతిమ ఉన్న తొలి తెలుగు స్టార్ హీరో డార్లింగే. ఇండియాలో ఆయన్ను ఆరాధించే వాళ్ళు ఉన్నట్లే, ఇతర దేశాల్లోనూ ఫ్యాన్స్ ఉన్నారు. ప్రస్తుతం ఇండియన్ సినిమాలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే హీరోలలో ప్రభాస్ ముందు వరుసలో ఉంటారు. అయితే రెబల్ స్టార్ పేరిట ఒక గ్రామం ఉందన్న విషయం మీకు తెలుసా?. అది ఎక్కడ ఉంది? ఆ ఊరు విశేషాలేంటో మీరూ ఓ లుక్కేయండి.

రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాలిన పనిలేదు. ఆయనకు ఇండియాలోనే కాదు, దేశ విదేశాల్లోనూ విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. 'బాహుబలి' సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా మారిన డార్లింగ్.. 'బాహుబలి 2' చిత్రంతో గ్లోబల్ వైడ్ గా పాపులారిటీ సంపాదించుకున్నాడు. దాన్ని కాపాడుకునేలా భారీ ప్రాజెక్ట్స్ సెట్ చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. అయితే ప్రభాస్ పేరుతో ఏకంగా ఓ ఊరు ఉందనే సంగతి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

అవును.. మీరు విన్నది నిజమే. 'ప్రభాస్' పేరుతో ఓ విలేజ్ ఉంది. అది ఎక్కడో కాదు.. భారతదేశానికి పొరుగు దేశమైన నేపాల్ లోనే ఉంది. ఈ విషయం ఓ మోటో బ్లాగర్ కారణంగా తాజాగా బయటకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆ వ్యక్తి.. నేపాల్ లో పర్యటిస్తున్నాడు. బైక్ రైడింగ్ చేస్తున్న అతనికి అనుకోకుండా 'ప్రభాస్' అనే పేరుతో ఊరు కనిపించింది. దీంతో షాకై వెంటనే తన కెమెరాలో బంధించాడు. వీడియో తీసి వెంటనే సోషల్ మీడియాలో షేర్ చేశాడు.

ఇంకేముంది అది కాస్తా క్షణాల్లోనే నెట్టింట వైరల్ గా మారింది.

అయితే నేపాల్ లో ఆ ఊరికి 'ప్రభాస్' అనే పేరు ఎందుకు వచ్చిందనేది తెలియదు కానీ.. పక్క దేశంలో ఒక విలేజ్ కి టాలీవుడ్ హీరో పేరు పెట్టడం నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇది చూసి డార్లింగ్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. తమ అభిమాన హీరో పేరుని నేపాలీలు తమ గ్రామానికి పెట్టుకున్నారంటూ ఈ వీడియోని ఫ్యాన్స్ గ్రూపుల్లో షేర్ చేస్తున్నారు. మరికొందరు మాత్రం ఆ విలేజ్ విశేషాలు తెలుసుకోడానికి ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. అసలు ఆ ఊరికి ప్రభాస్ అనే పేరు ఎలా వచ్చిందని ఇంటర్నెట్ లో తెగ సెర్చ్ చేస్తున్నారు. 'ప్రభాస్' అనే పదానికి భారతీయ భాషల్లో అనేక అర్థాలు ఉన్నాయి. నేపాల్ లో ఆ పేరుకి ఎలాంటి మీనింగ్ ఉందో మరి.


నిజానికి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కు నేపాల్ దేశంలోనూ ఫ్యాన్స్ ఉన్నారు. 'బాహుబలి 2', 'సలార్', 'కల్కి 2898 ఏడీ' సినిమాలు అక్కడ కూడా మంచి వసూళ్లను సాధించాయి. ప్రస్తుతం ఆయన మారుతి దర్శకత్వంలో 'ది రాజాసాబ్' అనే రొమాంటిక్ హార్రర్ థ్రిల్లర్ లో నటిస్తున్నాడు. అలానే హను రాఘవపూడి డైరెక్షన్ లో ఓ హిస్టారికల్ ఫిక్షన్ మూవీ చేస్తున్నాడు. దీనికి 'ఫౌజీ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇక సందీప్ రెడ్డి వంగాతో 'స్పిరిట్.. నాగ్ అశ్విన్ తో 'కల్కి 2' చిత్రాలు డార్లింగ్ లైనప్ లో ఉన్నాయి. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ప్రభాస్ ఓ సినిమా చేస్తారనే టాక్ నడుస్తోంది.

## భార్యతో విడాకుల పుకార్లు..



టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి ఓవైపు సినిమాల్లో హీరోగా నటిస్తూనే, మరోవైపు విలన్ రోల్స్ తో అదరగొడుతున్నాడు. ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'అఖండ 2' చిత్రంలో విలన్ గా నటిస్తున్నాడు. అంతకంటే ముందుగా ఇప్పుడు 'శబ్దం' సినిమాతో హీరోగా ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యాడు. ఫిబ్రవరి 28న ఈ మూవీ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో తెలుగులో అగ్రెసివ్ గా ప్రమోషన్స్ చేస్తున్న ఆది.. లేటెస్టుగా ఓ ఇంటర్వ్యూలో తన పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడారు. తన భార్య నిక్కీ గల్రానీతో విడాకులు తీసుకోబోతున్నట్లు వచ్చిన రూమర్స్ పై స్పందించాడు.

"సినిమాల్లో చాలా క్యారెక్టర్స్ చేయడం వల్ల నటీనటులు సెన్సిటివ్ గా తయారవ్వరు. ఇంకా స్ట్రాంగ్ గా అవుతారు. డైలీ మేం రెండు వందల మందితో పని చేస్తుంటాం. మనకి అందరూ మర్యాద ఇవ్వాలని లేదు. సినీ లైఫ్ స్టైల్ లో చాలా స్ట్రాంగ్ అవుతాం. నిక్కీ గల్రానీ నేను విడాకులు తీసుకోబోతున్నట్లు వార్తలు చూసినప్పుడు నాకు షాకింగ్ గా అనిపించింది. అసలు సంబంధమే లేకుండా ఇలాంటి వార్తలు రాసాడు.. ఎవడు వీడు? అనుకున్నాను. ఏదైనా ఉంటే రాయడం వరకూ ఓకే. కానీ సంబంధమే లేకుండా రాసాడు కాబట్టి, అతనెవరో తెలుసుకోవాలని అనుకున్నాను. ఆ తర్వాత అతని అకౌంట్ లో ముందుటి వీడియోలు చూసి, అలాంటి వాళ్ళని పట్టించుకోకూడదు అనిపించింది. వాళ్ళకి అంత ఇంపార్టెంట్ ఇవ్వకూడ దు అనుకున్నాను. ఒక వ్యక్తి ఎక్కడో కూర్చొని ఏమీ తెలియకుండా ఒక విషయా న్ని చెప్పాడంటే, అతన్ని అతనే సీరియస్ గా తీసుకోవడం లేదని అర్థం. వాడ్ని మనం ఎందుకు సీరియస్ గా తీసుకోవాలని వదిలేసాను" అని ఆది పినిశెట్టి చెప్పాడు.అయితే ఇలాంటివి చూసినప్పుడు వెంటనే కాస్త బాధ కలుగుతుందని, కొన్ని నిమిషాల తర్వాత దాన్ని దాటేసి వచ్చేస్తామని ఆది అన్నారు. నిక్కీ గల్రానీ గురించి చెబుతూ.. "ఫస్ట్ తను నాకు మంచి ఫ్రెండ్. ఆ తర్వాత నా ఫ్యామిలీతో మంచి బాండింగ్ ఏర్పరచుకుంది. నిజంగానే వాళ్ళు ఆమెను ఇష్టపడ్డారు.. ఆమె కూడా వాళ్ళని అంతే లైక్ చేసింది. నిక్కీ చాలా రెస్పాన్సిబుల్ పర్సన్. తన పనేంటి? ఏమేమి చేయాలి అనేది చాలా నీట్ గా ప్లాన్ చేసుకుంటుంది. అదే సమయంలో చాలా సరదాగా ఉంటుంది. ఇద్దరం కలిసి చాలా ట్రావెల్ చేసాం. జీవిత భాగస్వామిగా కంటే ఒక ఫ్రెండ్ తో ఉంటున్న ఫీలింగ్ వస్తుంది. ఇలాంటి విషయాలే మమ్మల్ని జీవితంలో మరో అడుగు వేయడానికి కారణమయ్యాయని అనుకుంటా" అని ఆది చెప్పుకొచ్చాడు.



## ఇక సినిమాలకు విరామం ఉండదు

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. అయితే, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు లాంగ్ బ్రేక్ ఇచ్చింది. ఇంతలోనే తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించడం.. తన మాజీ భర్త రెండో పెళ్లి చేసుకోవడం సామ్‌ను తీవ్రంగా బాధించాయి. వీటన్నింటి నుంచి తేరుకుని ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారింది. వరుణ్ ధావన్‌తో కలిసి 'సిటాడెల్ : హనీ బన్నీ' వెబ్‌సిరీస్‌లో మెరిసిన సమంత.. ప్రస్తుతం రాజ్ అండ్ డీకే తెరకెక్కిస్తున్న వెబ్ సిరీస్ 'రక్త్ బ్రహ్మాండ్' షూట్‌లో జాయిన్ అయింది.

ఈ నేపథ్యంలో కొంతకాలం విరామం తర్వాత మళ్లీ సినిమాల్లోకి రావడం పట్ల సమంత స్పందించారు. ఇకపై విరామం తీసుకోనని ప్రకటించారు. యాక్టింగ్ తన ఫస్ట్ లవ్ అని పేర్కొన్నారు. 'సినిమాలు నా మొదటి ప్రేమ. నేను ఇకపై నటనకు విరామం తీసుకోను. ఇప్పటికే చాలా గ్యాప్ ఇచ్చాను. తిరిగి మీ సామ్ మీ ముందుకు వరుస చిత్రాలతో వస్తుంది' అని ప్రకటించింది. ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్' పూర్తి చేసే పనిలో ఉన్నట్లు తెలిపింది. ఆ తర్వాత మరో చిత్రం కూడా రెండు నెలల్లో సెట్స్ మీదకు వెళ్తుందని పేర్కొంది. కాగా, విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత.

## లైట్ తీసుకోమని చెప్పా



సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ హీరోగా నటించిన సినిమా 'యానిమల్'. 2023 డిసెంబర్ లో రిలీజైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. వరల్డ్ వైడ్ గా రూ. 900 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. అయితే బ్లాక్ బస్టర్ హిట్టయిన ఈ సినిమాపై కొందరు బాలీవుడ్ సినీ ప్రముఖులు, క్రిటిక్స్ తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. వైలెన్స్ మరీ ఎక్కువైందని, మహిళలను తక్కువ చేసి చూపించారంటూ సందీప్ వంగాపై ట్రోల్స్ చేసారు. అదే సమయంలో హీరో రణబీర్ ని మాత్రం మెచ్చుకున్నారు. దీనిపై దర్శకుడు తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడాడు. బాలీవుడ్ ప్రముఖులపై కీలక వ్యాఖ్యలు చేసాడు.

"యానిమల్ సినిమాని ఫిలిం ఇండస్ట్రీ జనాలే చాలా బ్యాడ్ గా విమర్శించారు. కానీ రణబీర్ కపూర్ ను మాత్రం మెచ్చుకున్నారు. నేను రణబీర్ మీద జెలసీ ఫీల్ అవ్వడం లేదు. కానీ విషయం ఏమిటంటే రణ్‌బీర్ తెలివైన వ్యక్తే .. మరి రైటర్, డైరెక్టర్ పరిస్థితేంటి? నాకు ఈ తేడా అర్థం కాలేదు. వాళ్లంతా రణబీర్ తో కలిసి పని చేయాలనుకుంటున్నారని నాకు క్లియర్ గా అర్థమైంది. నేను ఈ ఇండస్ట్రీకి కొత్త కాబట్టి నన్ను విమర్శించడం చాలా ఈజీ. ఒక ఫిలిం మేకర్ రెండు మూడు సంవత్సరాల్లో ఒక సినిమా మాత్రమే చేయగలడు. అదే యాక్టర్ అయితే ఐదు సినిమాల్లో కనిపిస్తాడు. అక్కడ ఎక్కువ పని ఉంటుంది కాబట్టి అతన్ని ఏమీ అనరు. ఇది నిజం" అని సందీప్ వంగా అన్నారు.

"తెలుగు ఇండస్ట్రీ నుంచి వచ్చారు కాబట్టి, బాలీవుడ్‌లో అవుట్ సైడర్ గా ట్రీట్ చేస్తున్నారా?" అని ప్రశ్నించగా.. "అలా ఏమీ లేదు. అవుట్ సైడర్, ఇన్సైడర్ అనేది నేను అసలు నమ్మను. నేనెప్పుడూ అవుట్ సైడర్ లా భావించలేదు. ఎవరైనా సినిమా తీయొచ్చు. కానీ ఇక్కడ గ్యాంగ్, అసమానతలు ఉన్నాయనేది స్పష్టమైంది. ఎక్కడైనా అలానే ఉంటుంది. నువ్వు ఎల్కేజీ నుంచి ఒక స్కూల్ లో చదువుతున్నప్పుడు, నేను తొమ్మిది లేదా పదో తరగతిలో జాయిన్ అయినప్పుడు నువ్వు సీనియర్ అనే అనుకుంటావ్ కదా? ఇదీ అలాంటిదే" అని సందీప్ సమాధానమిచ్చాడు. తాను డైరెక్ట్ చేసిన 'కబీర్ సింగ్' సినిమాలో నటించాడనే కారణంతో ఒక నటుడికి ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ అవకాశం ఇవ్వలేదని తెలిపాడు.

"కబీర్ సింగ్ సినిమాలో నటించిన పాపులర్ యాక్టర్ ఒకరు.. బాంబేలో ఓ పెద్ద ప్రొడక్షన్ కంపెనీకి ఆడిషన్ ఇవ్వడానికి వెళ్ళారు. 'నువ్వు కబీర్ సింగ్ మూవీలో ఉన్నావ్ కదా.. మేము నిన్ను తీసుకోవడం లేదు' అని చెప్పి పంపించేశారు. అతను నాకు ఫోన్ చేసి చెప్తే లైట్ తీసుకోమని చెప్పా. వెనక్కి వెళ్లి సందీప్ తో రణబీర్ కపూర్ వర్క్ చేస్తున్నాడని చెప్పమని చెప్పా. ఇప్పుడు వాళ్ళు రణబీర్ కపూర్ కి చెప్తారా? త్రిప్తిని, రష్మికని తీసుకోవద్దని.. విశాల్ మిశ్రాని తీసుకోవద్దని చెప్పగలరా?. ఇలాంటివి నాకు చాలా చిరాకుగా అనిపిస్తాయి. అసలు వాటిని మాటల్లో చెప్పలేను. ఆ యాక్టర్ ఎక్కడి నుంచో వచ్చి నా సినిమాలో నటించి అంతో ఇంతో గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇంకా ముందుకు వెళ్లాలని ఆడిషన్ కి వెళ్తే, నా సినిమాలో వర్క్ చేస్తే తీసుకోనని పంపించేశారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001

Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,